





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 10 నవంబర్ 2025

# నిరుపేదలకు రాయితీ విధానంలో సేవలందిస్తా..




-డాక్టర్ పరుచూరి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల విజయవంతంగా 31 వ వసంతంలోకి ప్రవేశం..

-విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచింది

-రెండు లక్షల మందికిపైగా సేవలు అందించడం వృత్తికే గౌరవాన్ని తెచ్చిపెట్టింది

-డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు చౌదరి





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

నేటి ఆధునిక సమాజంలో దంత వైద్యుడు పాత్ర మాటల్లో వర్ణించ లేనిది.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని డాక్టర్ పరుచూరి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు చౌదరి గత 30 ఏళ్లుగా విశేష సేవలందిస్తూ..31 వసంతంలోకి తమ వైద్యసేవలను కొన సాగిస్తూ.. లక్షలాదిమంది ప్రజల మనలను పొందుతున్న దంత వైద్యులు డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు చౌదరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆదివారం వార్షికో త్సవం సందర్భంగా వైద్యులు వైద్య సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరుచూరి మాట్లాడుతూ.. ప్రజలకు నిరుపేద ప్రజలకు రాయితీ విధానంతో వైద్య సేవలను కొనసాగిస్తానని 30ఏళ్లుగా తన వైద్య సేవలను కొనసాగిస్తూ.. 31వ ఏట అడుగు పెడుతుండడం, నా వృత్తిలో బాధ్యతను పెంచిందని ఆయన అన్నారు.

మెట్రోపాలిటన్ నగరాలలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు లను ఖమ్మం జిల్లాకి గత 20 ఏళ్ల క్రితమే పరిచయం చేసిన ఘనత తనకే దక్కిందని పేర్కొన్నారు. ఈ వేడుకలలో వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ ప్రణతి, సిబ్బంది కిషోర్ తదితరున్నారు.



## కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్‌ను గెలిపించండి



2లో

మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో భారీ ర్యాలీకి విశేష స్పందన

## లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతం



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం రఘునాధపాలెం ఆర్ జి బి మామిడి తోటలో ఆదివారం లంబాడి కులా ఉద్యోగ , ఉపాధ్యాయ , రాజకీయ , వ్యాపార వర్గాలకు చెందిన వేలాడి కుటుంబాలు ఏకమై కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా సాంప్ర దాయ , సాంస్కృతిక పద్ధతిలో ఘనంగా జరుపు కున్నారు . మర్చిపోతున్న లంబాడీల వేసా, భాష , సంప్రదాయలను ఈతరం పిల్లలకు అర్థమయ్యేలా కట్టుబాట్లను నేర్పించి ఉన్నత చదువులు చదివించి దేశానికి సమాజానికి ఉపయోగపడేలా చూడాలి




అన్నారు . రాజకీయ రంగంలో సైతం ఐక్యమత్యంగా ఉండి రాజాధికారం దిశగా

2లో

## డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా షేక్ నాగుల్ పాషా

-ఉపాధ్యక్షులుగా భూక్య వనజ రాథోడ్, -సహాయ కార్యదర్శిగా బడా శభాష్ రెడ్డి







ఖమ్మం (సూర్య బ్యూరో):

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా విస్తృతసాయి

2లో

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌ను గెలిపించండి

**-జూబ్లీహిల్స్‌లో అభివృద్ధికి బాటలు వేయండి**
**-జూబ్లీహిల్స్ రెహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-పొంగులేటి ఆధ్వర్యంలో భారీ ర్యాలీకి విశేష స్పందన**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
గత 12ఏళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహించలేదని, ఫలితంగా ఇక్కడ అభివృద్ధి కుంటుపడినందున ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని జూబ్లీహిల్స్ రెహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం మంత్రి పొంగులేటి రెహ్మత్ నగర్ డివిజన్‌లోని కార్మికనగర్, బ్రహ్మ శంకర్ నగర్, రామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు, కార్యకర్తలతో మమేకమయ్యారు. సాయంత్రం రెహమత్ నగర్ నుంచి బోరబండ వరకు మంత్రి పొంగులేటి నిర్వహించిన భారీ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ జెండాలు చేతబూని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగలేటి స్ఫూర్తిదాయకంగా ప్రసంగిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. పొంగులేటి ప్రసంగానికి ప్రజలు భారీగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడిచిన 23 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఈ ప్రాంతానికి ఎంతో సుపరిచితుడూ, యువకుడైన నవీన్ యాదవ్ కు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన 12 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహించలేదు. 10 సంవత్సరాలు బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ నియోజకవర్గంలో ఆ పార్టీకి చెందిన ఎంఎల్ఏ ఉన్నాగానీ ఈ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరుకే సంపన్నుల నియోజకవర్గం.. వాస్తవానికి ఇక్కడ మెజారిటీగా ఉన్నది బడుగు, బలహీన, పేదలు నిరుపేదలే. వీళ్ల సంక్షేమాన్ని పది సంవత్సరాలలో అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ ఏనాడూ పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును గుర్తించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని మంత్రి అందరికీ పేరు పేరున విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్‌లో 2వ నెంబరు కలిగిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మీ సంక్షేమానికి, కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయాలని, ఈ ప్రాంతప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం రాదని మంత్రి పొంగులేటి అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపటి రవి తో పాటు అజ్మీర్ అశోక్ నాయక్, తోట వీరభద్రం, రానేరు మురళి, గునిగంటి రమేష్, రంజిత్ నాయక్, ముత్యం కృష్ణారావు, రామయ్య, బోయిన సాయి, మెండే వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతం








మొదటిపేజీ తరువాయి

అడుగులు వేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోరిక రాములు నాయక్ , కో కన్వీనర్ భూక్య మంగ్యా నాయక్ , ట్రెజరర్ మంగిలాల్ జాదవ్ , ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి , హరిప్రియ నాయక్ , ఖమ్మం మాజీ మేయర్ పాపాలాల్ , టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ , కుల సంఘం నాయకులు రాజకుమార్ జాదవ్ , బిక్షపతి రాథోడ్ , బాల్ సింగ్ , జి రమేష్ , కిషన్ నాయక్ , దశరధి నాయక్ , చక్రవర్తి , హదిరామ్ , పాపాలాల్ , రామారావు , బన్సీ లాల్ , సీతారాం , దేవా సింగ్ , నాగు , దాసు , గౌతమి , జ్యోతి , ఇందిరా తదితరులు పాల్గొన్నారు .

# కోనాయిగూడెంలో రావేలమ్మ (వీరమ్మ) అనారోగ్యంతో మృతి

## కన్నీటి వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులు బంధువులు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో వడ్లమూడి రావేలమ్మ(వీరమ్మ) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన బంధువులు స్నేహితులు రక్తసంబంధీకులు అంతిమయాత్రలో పాల్గొని నివాళు లర్పించారు. ఈ సమాధి కార్యక్రమంలో దైవజనులు పాస్టర్.ఏ. సుదర్శన్ రావు ప్రత్యేక ప్రార్థన చేసి అంతిమయాత్రను కొనసాగించారు. సమాధి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...మరణము ఏనాటికైనా మనిషికి తప్పదని వెల్లడించారు. యేసుక్రీస్తును అంగీకరిస్తే మరణించి నప్పటికీ...ఆయన రాకడలో మొదటి లేస్తారని అన్నారు. యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అని తెలియజేశారు. సమాధి కార్యక్రమంలో అనేకమంది దైవజనులు, బంధువులు ,స్నేహితులు రక్తసంబంధీకులు పాల్గొని విజయవంతం చేశారు.

# డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా షేక్ నాగుల్ పాషా

మొదటిపేజీ తరువాయి

సమావేశం రావులపాటి నాగరాజు అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నూతన అధ్యక్షులుగా షేక్ నాగుల్ పాషాను, ఉపాధ్యక్షులుగా భూక్య వనిజ రాథోడ్, సహాయ కార్యదర్శిగా బడా శభాష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షేక్ నాగుల్ పాషా జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన సందర్భంలో పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ నాగుల్ పాషా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో జిల్లా ఉద్యమంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమస్యల పోరాటాల రూపొందిస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటలు చేస్తామని ఆయన అన్నారు. ఈ పోరాటంలో యువత కదిలి రావాలని అని పిలుపునిచ్చారు.

# పార్టీలకతీతంగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్‌ను గెలిపిద్దాం

– ప్రచారంలో గొర్ల యశ్వంత్, మేకల మల్లి బాబు యాదవ్





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన ప్రజల మనిషి నవీన్ యాదవ్ ను గెలిపించుకొని జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్, ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, , అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,బద్దుల ప్రశాంత్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం ముగియనుండగా పార్టీల సమీకరణాలు మారిపోతున్నాయి. గత ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల సిట్టింగ్ సీటును కోల్పోయే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయి. బీసీ ఎస్సీ ఎస్టీ లు ముఖ్యంగా మైనారిటీలు వ్యక్తిగతంగా నవీన్ యాదవ్ కు అండగా నిలుస్తున్నారు. బీసీల సంఘాలు ముఖ్యంగా అఖిల భారత యాదవ మహాసభ పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నకు సంబంధించిన బోరబండ ఎర్రగడ్డ, కృష్ణానగర్, రెహమత్ నగర్ లో యాదవ ముఖ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫుట్ పాత్ పై ఉండే కిరాణం షాపులకు దుకాణాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ఆదేశానుసరం నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి పార్టీల అభ్యర్థులు ఎలాగూ ఓడిపోక తప్పదని, వారికి తెలిసిపోయిందని, 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని ఒక బీసీ, యాదవ బిడ్డ నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమైందని, మంత్రివర్గంలో స్థానం ఖరారు అవుతుందని ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు జీర్ణించుకోలేక ప్రతిపక్షాల వారు వారి అభ్యర్థులను నమ్మించడానికి, ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అసత్య ఆరోపణలతో, వ్యక్తిగత దూషణలతో ప్రచారం చేయడం వెనక బీసీలపై ఎంత కపట ప్రేమ చూపిస్తున్నారనేది తెలిసిపోయింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇంకా బలం పెరిగిపోయిందని, భవిష్యత్తులో తమ ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్న ప్రతిపక్షాల పార్టీ వారికి బుద్ధి వచ్చేలా బడుగు బలహీన వర్గాల వారు హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, నక్క ఉమేష్, కార్పొరేటర్ జక్కుల రవీందర్, ఓబిసి.ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, నర్సింగ రవి యాదవ్ డేగల రాజు యాదవ్, బట్ట నాగరాజు రాచబంటి నరసింహారావు, లక్ష్మణరావు రేళ్ళ పద్మ చరబోయిన వనజ, గజేందర్ యాదవ్ వేల్పుల కుమార్ యాదవ్ చక్రధర్ యాదవ్, కడారి శివ మేకల గణేష్ యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్, బీసీ సంఘాల నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

# వైద్య ధర్మం నిలబెట్టిన డాక్టర్ పరికల రాము గౌడ్

–భారి గడ్డ ను తొలగించి సత్తుపల్లి మహిళకు ప్రాణదానం

–మెట్రో ఆసుపత్రి వైద్యుల సమష్టి కృషి





**ఖమ్మం, సూర్య వైద్య విభాగం నవంబర్ 9:**

సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఓ మహిళ తీవ్ర కడుపునొప్పి, వాంతులు, జ్వరంతో బాధపడుతూ ఖమ్మంలోని మెట్రో ఆసుపత్రిని ఆశ్రయించారు. రోగిని పరిశీలించిన ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ పరికల రాముగౌడ్ చేసిన ప్రాథమిక పరీక్షలు, స్కాన్‌ల ఆధారంగా మహిళ గర్భాశయంలో సుమారు నాలుగు కిలోల బరువున్న భారీ ఫైబ్రాయిడ్ గడ్డ ఉన్నట్లు గుర్తించారు.తక్షణమే నిపుణుల బృందంతో కలిసి డాక్టర్ రాముగౌడ్ రెండు గంటలపాటు శస్త్రచికిత్స జరిపి ఆ గడ్డను విజయవంతంగా తొలగించారు. "రోగికి తక్కువ రక్త స్థాయి, ఇన్ఫెక్షన్ ఉన్నా సమయానికి గుర్తించి శస్త్రచికిత్స చేయడం వల్ల ప్రాణాలను కాపాడగలిగాం. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం సుస్థిరంగా ఉంది," అని డాక్టర్ తెలిపారు.ఆపరేషన్ విజయవంతం కావడంతో రోగి కుటుంబ సభ్యులు డాక్టర్ పరికల రాము గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో మత్తు వైద్యుడు డాక్టర్ వెంకట్, ఓటి సహాయకుడు సాంబ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ దే గెలుపు

–కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

–ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా సూర్య ఆర్సి ::**



హైదరాబాదు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తెలిపారు. ఆదివారం రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ వెంగళరావు నగర్ మధుర నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రచారం చివరి రోజున ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ నవంబర్ 11 వ తారీకు జరిగే ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అనేక రంగాల అభివృద్ధి పరుస్తున్నారని ఎంతో మార్గదర్శిని కతతో పనిచేస్తున్నారని రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికులు కావడం వలన ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్నారని కావున నవీన్ యాదవ్ గెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు రోడ్లు విద్య వైద్యంతో పాటుగా అర్హులైన ప్రతి ఒక్కరికి మౌలిక సదుపాయాలు కల్పన చేస్తారని అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి వేగవంతంగా ముందుకు సాగుతుందని హైదరాబాద్ విశ్వనగరం మారాలంటే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు బ్యాలెట్ బాక్స్ నెంబర్ 2 పైన క్లిక్ చేసి మీ అమూల్యమైన ఓటు వేయాల్సిందిగా ఓటర్లను కోరారు ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిలి హరినాథ్ చౌదరి ఎడ్లపల్లి వీరయ్య చౌదరి పమ్మి అశోక్ చప్పిడి వెంకటేశ్వర్లు పెద్దప్రోలు లక్ష్మయ్య తేళ్లూరి వీరయ్య శ్రీరామ నేని రమేష్ ఏదునూరి కోటయ్య వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్యుల వన సమారాధన

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**



స్థానిక మున్సిపాలిటీ సోమవరం గ్రామం సమీపంలోని మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఆర్యవైశ్య కుటుంబీకులు ఉసిరి చెట్టు వద్ద సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు అనంతరం ఆర్యవైశ్య కుటుంబీకులు సహపంక్తి భోజనాలు నిర్వహిం చారు మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక మాసంలో మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు చేయడం మంచి శుభ పరిణామం అని అన్నారు సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల వాసు, dr పెరుమాళ్ల కృష్ణమూర్తి, మండల నాయకులు యాండ్రాపుడి శంకర్, కొప్పురావూరు శబరినాథ్,కొణతాలపల్లి సుజిత్, దారా కృష్ణ, బోనాల నిఖిల్,జల్లా అవినాష్, సముద్రాల మురళి, చల్ల రమణ, వజినేపల్లి చక్రవర్తి,రవి, రంగా రమేష్,కొల్లా రాంబాబు, వేముల కిషోర్, కటకం శివ, తెల్లాకుల సందీప్, సుగ్గల విజయ్, కోడుమూరి నాగబాబు, వనమా కార్తీక్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# కస్తాల రామ తులసమ్మకు నివాళి అర్పించిన:-లింగాల రవికుమార్

**వైరా సూర్య ఆర్ సి:**

రిటైర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో కస్తాల వెంకటేశ్వరరావు మాతృమూర్తి కస్తాల రామ తులసమ్మ అకాల మరణానికి చింతిస్తూ వైరా మండలం కొండ కుడిమ గ్రామంలోని వారి నివాసంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ముత్తమాల ప్రసాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య



జిల్లా నాయకులు గాజుల నరసింహారావు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కోటి తదితరులు రామతులసమ్మ కి ఘనంగా నివాళులర్పించారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ విస్తృత పోరాటాలు

## - 15న చలో అచ్చంపేట
## -23న గుంజేడులో 30న బొగ్గుట్ట, డిసెంబర్ 4న చిరుమళ్ళలో సన్నాహక సభలు
## - 9న ఆసీఫాబాద్ కు ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలి
## - ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ వెల్లడి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఎస్టీ జాబితా నుండి వలస లంబాడీలను తొలగించడమే లక్ష్యంగా విస్తృత ఉద్యమాలు నిర్వహించనున్నట్లు ఆదివాసి 9 తెగల కార్యచరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బల్లేపల్లి లోని జేఏసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంతవరకు జేఏసీ జెండా, ఎజెండా ఒకటేనన్నారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15న చలో అచ్చంపేట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెంచు తెగల సహకారంతో ర్యాలీ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈ నెల 23న మహబూబాబాద్ జిల్లా గుంజేడులో, 30న ఇల్లందు బొగ్గుట్టలో, డిసెంబర్ 4న చిరుమళ్ళలో విస్తృత సన్నాహక సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న ఆసిఫాబాదులో జరిగే బహిరంగ సభకు రాజకీయాలకతీతంగా ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... మైదాన ప్రాంత సమాజాన్ని పక్కదోవ పట్టించేందుకు పలువురు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. లంబాడీల కుట్రలను తిప్పికొడతామన్నారు. అనంతరం



చలో అచ్చంపేట, బొగ్గుట్ట, చిరుమళ్ళ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆధార్ సొసైటీ అధ్యక్షులు కల్తీ వీరమల్లు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొట్నాక విజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన లక్ష్మీనారాయణ, ఆదివాసి మహిళా చైతన్య శక్తి చైర్మన్ పూనం వెంకటలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు కురసం పద్మజ, ఆర్టిఐ డేటా కమిటీ చైర్మన్ బట్టు వెంకటేశ్వర్లు, నల్లమల్ల చెంచుల ప్రతినిధి కాట్రాజు శ్రీను, జేఏసీ నాయకులు కుర్సం సీతారాములు, ముక్తి భాస్కరరావు, చిగుర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల పాలిట గొప్ప వరం బిగ్ హెల్ప్

## - బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలోని బి గంగారం గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బిగ్ హెల్ప్ విద్య కోసం స్వచ్ఛంద సంస్థ వారు 23వ వార్షికోత్సవ వేడుకలను శనివారం నాడు అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా షేక్ జాన్ పాషా ఫౌండర్ చైర్మన్ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారు పాల్గొన్నారు. ఈ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ అనే స్వచ్ఛంద సేవ సంస్థ అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయులచే తెలుగు రాష్ట్రాలలో 2001లో స్బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్" సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థ విద్యార్థికి తోడ్పడటమే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ఈ సంస్థ 2001 ఏప్రిల్లో ఆంధ్రప్రదేశ్లో కార్యకలాపాలు ప్రారంభించి తొలి ప్రాజెక్టును 2002లో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్, గుంటూరు జిల్లా విజయపురి సౌత్ ప్రాంతంలో సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ప్రారంభించింది. సంస్థ ప్రధాన ఉద్దేశ్యం ఆడ మగ , కుల, మత భేదాలు లేకుండా పేద, అనాథ విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడం. విద్యార్థులలో విద్య, ఆరోగ్య అవగాహన, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించడం వంటి లక్ష్యాలతో పలు పథకాలు చేపడుతోంది. ముఖ్య కార్య కలాపాలు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం. ప్రభుత్వ పాఠశాలల నగదు మౌలిక వసతుల అభివృద్ధి .ఉత్తమ ప్రతిభావంతులకు నగదు బహుమతులు. అనాథ, వికలాంగ, బంధువులైన విద్యార్థులకు సదుపాయాలు, రాష్ట్రవ్యాప్తటాలెంట్ టెస్టులు. పబ్లిక్ లైబ్రరీల ఏర్పాటుక్రీడా పోటీలు, వేసవి శిబిరాలు . పర్యావరణ అవగాహన కార్యక్రమాల. స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాలు ఉన్నత విద్యా ప్రోత్సాహం .తెలుగు రాష్ట్రాలలో 52 ప్రాజెక్టులు: ప్రస్తుతం తెలంగాణలో 26 ప్రాజెక్టులు, ఆంధ్రాలో 26 మొత్తం 52 ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాలలో కొనసాగుతున్నాయి. 1300 మంది విద్యార్థులకు లబ్ది. మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లో 1300 మంది విద్యార్థులు సంస్థ సహాయాన్ని పొందుతున్నారు.ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా సింగ రాయపాలెంలో పథకాన్ని ప్రారంభించారు. అనంతరం కొదుమూరు, బీ.గంగారం, సత్తుపల్లి,కేలా సుబ్బారెడ్డి సాం కుర్నవల్లి, కుంచపర్తి ఉన్నత పాఠశాలలో ప్రాజెక్టులు కొన సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సత్తుపల్లి ప్రాంత ప్రాజెక్టులు 2014-15లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీ.గంగారంలో ప్రాజెక్టు ప్రారంభమైంది. షేక్ లాల్ మొహమ్మద్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్.కె. భాషావలి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. గత 11 ఏళ్లుగా ఈ ప్రాజెక్టు అనేకమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రస్తుతం షేక్ లాల్ మొహమ్మద్ ఖమ్మం జిల్లాలో 6 ప్రాజెక్టులకు బిగ్ హెల్ప్ జోనల్ డైరెక్టర్గా, పటాన్ రషీద్ వాలంటీర్ గా నియమించబడి పలు పాఠశాలల్లో అభి వృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గంగారం ప్రాజెక్టులో టాయిలెట్స్, సత్తుపల్లి ప్రాజెక్టుకు సైన్స్ ల్యాబ్ సామగ్రి, కుర్నవల్లి ప్రాజెక్టుకు టేబుల్స్, చెయిర్లు సంస్థ ద్వారా అందించబడ్డాయి., ఈ ఏడాది నుంచి గోల్డెన్ స్టార్ అవార్డు ప్రారంభించినారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 6 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు (గోల్డెన్ స్టార్) మెరిట్ అవార్డును అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్ర విగ్ హెల్ప్ వాలంటీర్స్, గంగారం పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విశ్వకర్మ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ డెవలప్మెంట్ సర్వీస్ ఖమ్మం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కార్తిక వన సమారాధన చెరుకూరివారి మామిడి తోటలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విద్యుత్ శాఖ ఖమ్మం ఎస్ ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వేదాస్ అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య , ప్రధాన కార్యదర్శి జయంతి శ్రీనివాస్ , కోశాధికారి సున్నం వెంకట రమేష్ , రాష్ట్ర సంఘం నాయకులు చిట్టోజు రమేష్ తోపాటు సంఘ సభ్యులు వీరభద్రాచారి ని శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు.పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచారి మాట్లాడుతూ ప్రతి ఇరవై ఏడు రోజులకోసారి వచ్చే పుష్యమి నక్షత్రం రోజున ఒక సంవత్సరం నుండి పదహారు సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటీ చుక్కలమందు రామభద్ర ఆయుర్వేద మూలికాయోగ పీఠం ఖమ్మం ఆధ్వర్యంలో ఉచితంగా వేస్తున్నట్లు దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విశ్వకర్మ పంచ వృత్తుల వారు యాంత్రికరణ దాటికి తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది మంచిది కాదని, పంచ వృత్తుల వారికి మనోధైర్యం కల్పించేందుకు ఖమ్మం లోని వీడియోస్ కాలనీలో ఉన్న తమ నివాసంలోఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వీరభద్ర చారి పిలుపునిచ్చారు. ఆయుర్వేద మూలికాయోగ పీఠం చేస్తున్న ఉచిత సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలో లింగపాలెం వద్ద శనివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది సత్తుపల్లి నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ట్రాక్టర్ ట్రక్కుని బలంగా ఢీ కొట్టింది ఈ దుర్ఘటనలో ఏలూరుకు చెందిన బెజవాడ వెంకట్రావు 60 అక్కడికక్కడే మృతి చెందాడు కారులోని మరో నలుగురు వ్యక్తులు గాయాలు కావడంతో వారికి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కవిత తెలిపారు.

## పెద్దకోరుకొండి ఆర్.సి.యం చర్చిలో బైబిల్ పరీక్షలకు హాజరైన విద్యార్థినీలు



**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ 9 :**

మండల పరిధి పెద్దకోరుకొండి ఆర్ సీ యం చర్చి విచారణలో ఆదివారం విద్యార్థినీలకు బైబిల్ పరీక్షలు నిర్వహించారు ఇట్టి పరీక్షలు నాలుగు విభాగాలుగా నిర్వహించారు ఈ పరీక్షల్లో ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్థినీలు విద్యావంతులైన మహిళలు ఇట్టి పరీక్షలకు హాజరైనారు ఈ పరీక్షలు ప్రతిభను కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహ బహుమతులు ఖమ్మం బిషప్ ద్వారా అందించనునట్లు మతగురువులు వినయ్ ఆంథోనీలు వెల్లడించారు ఆదివారం వ్రాసిన పరీక్ష ఫలితాలు డిసెంబర్ 25వ తేదీ నాటికి వెలువరించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ పరీక్షల్లో మండలంలోని పెద్ద కోరుకొండి ఆర్.సి.యం చర్చి విచారణ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలు చిన్నకోరుకొండి పెద్దకోరుకొండి చెన్నూరు యర్రబోయినపల్లి గ్రామాల నుండి విద్యార్థినీలు ఇట్టి పరీక్షలకు హాజరైనారు ఇట్టి పరీక్షలకు పర్యవేక్షకులుగా మత గురువులు కన్నె స్త్రీలు ఉపదేశకులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

### - కమ్మ సామాజిక వర్గ వన సమారాధన





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కార్తీక మాసం సందర్భంగా కమ్మ సామాజిక వన సమారాదన భోజన కార్యక్ర మాన్ని పెనుబల్లి మండల ంలో ఘనంగా నిర్వహించారు. పెన ుబల్లి మండలం బయ్యన గూడెం శివారులోని మామిడి తోటలో ఏర్పా టుచేసిన ఖమ్మం వన సమారాధనకు కమ్మ సామాజిక వర్గ కుటుంబ సభ్యులు హాజరై ఆడుతూ పాడుతూ సందడి చేసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వియ్యం బంజర కాకతీయ కమ్మ సేవా సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పొన్నగంటి వినాయక ప్రసాద్, ఉపాధ్యక్షులు మత్తం సత్యనారాయణ, కార్యదర్శిగా పొట్రూ వెంకటేశ్వరావు, కోశాధికారి కారుమంచి ఆనంద్, పలువురిని సలహాదారుల సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, చీకటి రామారావు, లగడపాటి శ్రీను, మందడపు అశోక్ కుమార్, సూర్యదేవర రవికుమార్, తాలూరు శేఖర్ రావు, ఎల్ ఆర్ బి కే దత్తు, గోగినేని రమేష్, సుంకర సత్యనారాయణ, వివి రామారావు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన

### -సామూహిక సత్యనారాయణ వ్రతాలు
### - ఆటపాటలతో చిందులు





**వైరా సూర్య ఆర్సి :-**

వైరా మండలం సోమవరం గ్రామం సమీపం లోని మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగాఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఆర్యవైశ్య కుటుంబీకులు ఉసిరి చెట్టు వద్ద సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరంఆర్యవైశ్యకుటుంబీకులు సహపంక్తి భోజనాలు నిర్వహించారు. మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక మాసంలో మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు చేయడం మంచి శుభ పరిణామం అని అన్నారు అనంతరం ఆటల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల వాసు, , మండల నాయకులు యాం



డ్రపుడి శంకర్,కొప్పురావూరు శబరి నాథ్, కొణతాలపల్లి సుజిత్, పెనుగొండ ఉపేంద్రరావు దారా కృష్ణ, బోనాల నిఖిల్,జల్లా అవి నాష్, సముద్రాల మురళి, చల్ల రమణ, వజినేపల్లి చక్రవర్తి,రవి, రంగా రమే ష్,కొల్లా రాంబాబు, వేముల కిషోర్, కటకం శివ, తెల్లాకుల సందీప్, సుగ్గ ల విజయ్, కోడుమూరి నాగబాబు, వనమా కార్తీక్ మిట్టపల్లి నరసింహా రావు రంగా సత్యనారాయణ రాయపూడి వెంకటేష్ రంగా వాసవి నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ నూకల వాణిశ్రీ మిట్టపల్లి మహాలక్ష్మి రాయపూడి రజిని పెనుగొండ సరిత సుగ్గల మాధవి నాళ్ల నాగమల్లేశ్వరి మిట్టపల్లి సంధ్య వనమా మణికుమారి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా ఖమ్మం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం...

### -అధ్యక్షులుగా ఇంటూరి హరగోపాల్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మౌలా, కోశాధికారిగా కనికిచెర్ల రాజారావు







**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్,**

ఖమ్మం జిల్లా కెమిస్ట్ - డ్రగ్గిస్ట్ (మెడికల్ )అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎట్టకేలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా ఖమ్మం మెడికల్ ఏజెన్సీస్ అధినేత ఇంటూరి హరగోపాల్,ప్రధాన కార్యదర్శిగా స్టార్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత షేక్ మౌలాలి, కోశాది కారిగా మహేశ్వర మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత కనికచర్ల రాజారావు తో అటు కార్యవర్గాన్ని మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు గతంలో ఖమ్మం టౌన్ మెడికల్ అసోసియేషన్లో అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తోపాటు వివిధ హెూదాలో , బాధ్యత నిర్వహించి కెమిస్టుకు సేవలందించారు. ఇదే క్రమంలో ప్రస్తుతం జిల్లా స్థాయికి ఎంపికయ్యారు..

ఖమ్మం జిల్లా స్థాయిలో మొత్తం 10 యూనిట్లు ఉండగా వాటిలో ఖమ్మం టౌన్ తో పాటు, సత్తుపల్లి, , మధిర, వైరా, ఏన్కూరు, పాలేరు, నేలకొండపల్లి, కే.కే.ఆర్,(కారేపల్లి ..కామేపల్లి.. రఘునాధపాలెం) ఎర్రుపాలెం, బోనకల్ పది యూనిట్లకు జిల్లా కార్యవర్గం పనిచేస్తుంది.. కొత్తగా ఏర్పడ్డ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బొమ్మిడి సురేష్ కుమార్, వి .వెంకటేశ్వరరావు, ఏ .సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా పసుమర్తి శ్రీనివాసరావు, కే .సతీష్, వి. నవీన్ కిరణ్.. ఎగ్జిక్యూటివ్ నెంబర్లు గా టి. హరికృష్ణ, ఎల్ .ప్రభాకర్, పి .ప్రవీణ్ కుమార్, కే .ఉమామహేశ్వరరావు, ఎం. సుధాకర్, ఏ. వెంకటేశ్వర్లు, బి. రమేష్ బాబు, బి. వెంకటేశ్వర్లు, వై .కృష్ణారెడ్డి, మాధవరపు రవి లు ఖమ్మం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.. ఏకగ్రీవంగా ఎంపికైన కార్యవర్గానికి ఖమ్మం పట్టణ (టౌన్ ) కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పారుపల్లి కళ్యాణ్ సాహూ, ప్రధాన కార్యదర్శి జి.పూర్ణచంద్రరావు, కోశాధికారి పోలిశెట్టి సతీష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుఅధ్యక్షులు ఉడుముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రవి, కోశాధికారి ఆరుట్ల లక్ష్మణ్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ . ఇల్లందు టీ మోహన్ రా మెడికల్స్ అధినేత టి.రజిని కాంత్ తో పాటు ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ అహ్మద్, సుజాతనగర్ ప్రధాన కార్యదర్శి కూరపాటి గోపాలరావు, భద్రాచలం అధ్యక్షులు పరిమి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి చెల్లగుల్ల నాగేశ్వరరావు, మణుగూరు అధ్యక్షులు నాగేశ్వరరావు, శ్యామ్ గుప్తా, అశ్వరావుపేట అధ్యక్షులు కొనిజర్ల ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జే లక్ష్మణరావుపాల్వంచ అధ్యక్షులు శ్రీనివాసరావు, కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు ఢిల్లీ వెంకటేశ్వరరావు, పెమ్మసాని అనిల్ కుమార్, ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు అభినందనలుతెలిపారు..

# సంపదను సృష్టిస్తున్నది కార్మికులు

-ఆ సంపదను కార్పొరేటర్లు దోచిపెడుతున్న పాలకులు

- చైతన్యంతో కార్మికులకు ఉద్యమించాలి

- టి యు సి ఐ జిల్లా క్లాసులలో వక్తలు




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

భారత కార్మిక వర్గం దేశ సంపదను సృష్టిస్తుంటే పోగుపడిన జాతి సంపదను,సహజ వనరులను పాలకులు కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టి దేశాన్ని,ప్రజలని పేదరికంలోకి విడుస్తున్నారని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ అన్నారు ఆదివారం నేలకొండపల్లిలో అమరవీరుల ప్రాంగణంలో జరిగిన జిల్లా రాజకీయ తరగతులలో ఆమె పాల్గొని కార్మిక ఉద్యమ చరిత్ర అనే క్లాసును బోధించారు.ఆమె మాట్లాడుతూ... పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రజలను ప్రపంచం మార్కెటును దోపిడీ చేసేందుకు సామ్రాజ్యవాదులు పాలకవర్గాలు కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె అన్నారు.లక్షల కోట్ల ధనాన్ని, బ్యాంకులను లూటీ చేస్తున్న కార్పొరేట్లను కాపాడుతూ, సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గానికి అప్పులు అవమానాలు ఆకలి ఇచ్చారని ఆమె అన్నారు. కుటుంబ నిర్వహణ,చదువులు, ఇంటికిరాయి కోసం అప్పులు చేసి బతుకులు బారమై ఆత్మహత్యల పాలవుతున్న స్థితి ఏర్పడిందని ఆమె అన్నారు.ప్రజల పన్నులతో ఏర్పడ్డ జాతి ఆదాయాన్ని కూడా రకరకాల పేరిట పాలకులు ప్రజాప్రతినిధులు సౌకర్యాలు కోసం వాడుకుంటున్నారే తప్ప కార్మికుల కోసం వేతనాల కోసం కేటాయించడం లేదని ఆమె ఆందోళన చెందారు. అధిక ధరలు అనారోగ్యం విద్య వైద్యం తదితర కనీస సౌకర్యాలు భారమవుతున్న కారణంగా కార్మిక వర్గం బతుకులు రోజురోజుకి భారంగా మారుతున్నాయనిరు. రోజుకు 12 గంటలు పాటు శ్రమిస్తూ రక్తాన్ని చెమటగా మార్చుతూ పని చేస్తున్న కార్మిక వర్గానికి ఎందుకు కడుపు నిండటం లేదో ఆలోచించాలని ఆమె కోరారు.ఉన్న హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కొడులు తీసుకువచ్చి కార్మికులను,ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసుకునేందుకు రాజ మార్గాన్ని ఏర్పాటు చేశారని ఆమె వివరించారు.ప్రపంచ కార్మిక ఉద్యమ



చరిత్రలో హక్కుల కోసం సౌకర్యాల కోసం అసమాన త్యాగాలు చేసి పోరాడి హక్కులు సాధించిన చరిత్ర ఉందని ఆమె గుర్తు చేశారు. కార్మికుల పోరాటంతో అనేక హక్కులు చట్టాలు వచ్చాయని తిరిగి ఈరోజు వాటిని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని దీనిపై పెద్ద ఎత్తున కార్మిక వర్గ సుహ్రాతో 45 కోట్ల కార్మికులకు ఐక్యంగా సంఘటన ఏర్పడి కార్మిక ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

అనంతరం నిర్మాణం పని విధానం అనే క్లాసును

బోధించిన టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ... దేశంలో అనేక అసమానతలు ఉన్నాయని కార్మికుల మధ్య కూడా కుల మత,ప్రాంతీయ,సాంస్కృతిక అసమానతలు పనిచేస్తున్నా యని వాటిని వదిలేసుకుని ఏకశిలా సదృశ్యంగా మారి దోపిడీ వర్గాన్ని ఓడించి కార్మిక వర్గ రాజ్యాంగం స్థాపించేందుకు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ క్లాసులకు అధ్యక్ష వర్గంగా అధ్యక్షుడు కే వెంకన్న పి రాందాస్ వ్యవహరించగా సిపిఐ ఎంఎల్ మాస్లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. తరగతులలో అమరవీరుల సంతాప పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య,కే శ్రీనివాస్,శ్రీను ఆవుల అశోక్,లాల్మియా, పుల్లారావు,శరత్, పేరబోయిన వెంకన్న, పుల్లన్న ఉపేందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# డ్రగ్స్ రహిత సమాజ లక్ష్యంగా ప్రజలలో చైతన్యం

-మత్తు రహిత సమాజ నిర్మాణానికి కృషి

-ప్రభుత్వ ఉపాధ్యాయుడు విచిత్ర వేషదారణలో ప్రచారం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



సూర్యాపేట జిల్లా,మద్దిరాల మండలం లోని గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రభాకర్ డ్రగ్స్ రహిత సమాజ లక్ష్యంగా ప్రజలలో చైతన్యం నింపేందుకు బైక్ యాత్ర ను చేపడు తున్నారు.ఖమ్మం, వరంగల్,భద్రాద్రి కొత్త గూడెం, మహబూబాబాద్, వరంగల్, సిద్దిపేట, సూర్యాపేట,జనగాం, కరీంనగర్,సిరిసిల్ల తదితర జిల్లాలో యాత్ర పూర్తి చేశారు.ఆదివారం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం కు చేరుకుంది. ప్రధాన సెంటర్ లో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ...మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాచకొండ ప్రభాకర్ కోరారు.

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత తప్పుడు మార్గాల ద్వారా మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని దానిని సాధించే దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షిం చారు. మస్తు రహిత సమాజ స్థాపనకు నో డ్రగ్స్... సేవ్ లైఫ్ అనే నినాదంతో సెలవు రోజుల్లో జాతరలు, ఉత్సవాలు,వారం సంతలు జరిగే చోట విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టు వెల్లడించారు.ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ చేస్తున్న సేవలను స్థానికులు పలువురు అభినందించారు.

# ఊరికో "బాబా"

-ఆధ్యాత్మిక ముసుగులో అరాచకాలు

-దైవ దూతల ముసుగులో దుర్మార్గాలు

-పసర మందుతో పరేషాన్,

-వైద్యులకే వైద్యం చేస్తారంట

-కనికట్టు విద్యతో తిక్క వేషాలు

-బలహీనతలే పెట్టుబడిగా మార్చుకుంటున్న కంత్రీలు

-చోద్యం చూస్తున్న అధికారులు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

రోబోటిక్ టెక్నాలజీ తో ఆసుపత్రుల్లో రోగాలకు చికిత్స చేస్తున్న కాలంలోనూ ఇంకా కొన్ని చోట్ల భూత వైద్యం పేరిట రోగాలు నయం చేస్తామనే ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.మతాల ముసుగులో నీతులు వల్లించినట్టే వల్లిస్తూ జనాల బలహీనతలతో ఆడుకుంటూ మోసం చేస్తున్నారు. చిన్నపిల్లలకు జ్వరం,కుటుంబ సభ్యులు,భార్యాభర్తల మధ్య సమస్యలు,సంతాన,ఆస్తుల,వారసత్వ ఉద్యోగ,వ్యాపార సంబంధిత సమస్యలు,ఇతర ఎలాంటి సమస్యలకైనా పరిష్కారం చూపుతామని వైద్యుల వద్ద ఓపి ఉన్నట్లు ఫీజులు తీసుకుంటూ మంత్రాలకు, తాయిత్తులకు డబ్బులు దండుకుంటున్నారు. కొంతమంది ప్రజలు వెర్రితనం బాబాలకు వరంగా మారుతుంది. ఈ తంతు గత కొన్ని సంవత్సరాల నుంచి తల్లాడ మండలంలో యదేచ్చగా సాగుతుంది. ఆధ్యాత్మిక ముసుగులో బాబాలుగా,స్వామీజీలుగా, పాస్టర్ గా మారిన వారు చేస్తున్న అరాచకాలు అన్ని ఇన్ని కావని బాధితులు ఆరోపిస్తున్నారు.ఈజీ మనీ కోసం అలవాటు పడి,తమని తాము దైవ స్వరూపులుగా సృష్టించుకోని అమాయక ప్రజల మనోభావాలతో సొమ్ము చేసుకుంటున్న వారిలో పురుషులే కాకుండా మహిళలు కూడా ఉన్నారు. తల్లాడ మండల ప్రజలకు వైద్యులతో పనిలేకుండా నిమ్మకాయలు,పసుపు, కుంకుమలతో ఒక కుటుంబం దెయ్యాలను వదిలిస్తుంటే మరొకరు లోక రక్షకుడు పూనాడని కొబ్బరి నూనెతో గర్భశయాన్ని సైతం ఓపెన్ చేస్తుండగా,తాయిత్తులతో సైతాన్ని పారతోలుతూ మరొకరు మండల ప్రజలకు రక్షణ కల్పిస్తామంటూ చెప్పుకుంటుండగా నేనేమి తక్కువ కాదంటూ మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకి డెంగ్యూ, టైఫాయిడ్ వచ్చినప్పుడు మాత్రమే కాకుండా డిస్క్ సమస్యపై నొప్పి వచ్చినప్పుడల్లా వైద్యులను ఆశ్రయించే వ్యక్తి, తాను అమ్మవారి భక్తుడు అని చెప్పుకుంటూ వైద్యులకి కూడా వైద్యం చేస్తానంటూ అజ్ఞానంతో తన వద్దకు వస్తున్న ప్రజలను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.తనకు వచ్చిన రోగాలకు డాక్టర్ను సంప్రదించే ఆ వ్యక్తి మాత్రం ఎటువంటి నొప్పులు నైనా,రోగాలనైనా తన దగ్గర ఉన్న ఆయిల్ తో ఇట్టే మటుమాయం చేస్తానని,నాణేలతో కట్లు కడుతూ,తాయత్తులిస్తూ, ఆకుపసరుతో మర్దన చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని కొంతమంది బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.వైద్యులకు సైతం సాధ్యపడని ఎన్నో రోగాలను నయం చేశానని,రెండు రాష్ట్రాల్లోని ఎంతోమంది ప్రముఖులు తనకోసం క్యూ కడతారని మాయ మాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు అని బాధితులు తమ గోడును విన్నవించుకున్నారు.మండల కేంద్రానికి కూతవేటు దూరంలో మూఢనమ్మకాలతో,మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ సొమ్ము చేసుకోవడమే కాకుండా, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు మాత్రం వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కళా జాతర కార్యక్రమాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇకనైనా అధికారుల స్పందించి ప్రజల అమాయకత్వం సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# వివిధ గ్రామాల్లో ఆదివారం వనాల సందడి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం వనాలలో సందడి నెలకొంది .బోదులబండ గ్రామంలో వన భోజనాల కార్యక్రమం ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డప్పు, వాయిద్యాలతో, ఊరేగింపు ప్రదర్శనలు,నృత్యాలతో జాతరగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం లో మామిడి తోటలో అయ్యప్ప మాలధారణ గురుస్వామి దేవరశెట్టి వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తుల వనసమారాధాన కార్యక్రమం ను నిర్వహించారు.అయ్యప్ప భక్తులు ఆటా,పాటలతో సందడి చేశారు. ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ మన్నె రవి,చిదుముల జాన్ రెడ్డి, బీమాల గోపి,షరాబు పవన్,కాసాని లింగయ్య, ఉపేందర్.మేట్లేల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ విస్తృత పోరాటాలు

**- 15న చలో అచ్చంపేట**
**-23న గుంజేడులో 30న బొగ్గుట్ట, డిసెంబర్ 4న చిరుమళ్ళలో సన్నాహక సభలు**
**- 9న ఆసీఫాబాద్ కు ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలి,- ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ వెల్లడి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎస్టీ జాబితా నుండి వలస లంబాడీలను తొలగించడమే లక్ష్యంగా విస్తృత ఉద్యమాలు నిర్వహించనున్నట్లు ఆదివాసి 9 తెగల కార్యచరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బల్లేపల్లి లోని జేఏసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంతవరకు జేఏసీ జెండా, ఎజెండా ఒకటేనన్నారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15న చలో అచ్చంపేట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెంచు తెగల సహకారంతో ర్యాలీ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈ నెల 23న మహబూబాబాద్ జిల్లా గుంజేడులో, 30న ఇల్లందు బొగ్గుట్టలో, డిసెంబర్ 4న చిరుమళ్ళలో విస్తృత సన్నాహక సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న ఆసిఫాబాదులో జరిగే బహిరంగ సభకు రాజకీయాలకతీతంగా ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... మైదాన ప్రాంత సమాజాన్ని పక్కదోవ పట్టించేందుకు పలువురు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. లంబాడీల కుట్రలను తిప్పికొడతామన్నారు. అనంతరం చలో అచ్చంపేట, బొగ్గుట్ట, చిరుమళ్ళ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆధార్ సొసైటీ అధ్యక్షులు కల్తీ వీరమల్లు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొట్నాక విజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన లక్ష్మీనారాయణ, ఆదివాసి మహిళా చైతన్య శక్తి చైర్మన్ పూసం వెంకటలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు కురసం పద్మజ, ఆర్టిఐ డేటా కమిటీ చైర్మన్ బట్టు వెంకటేశ్వర్లు, నల్లమల్ల చెంచుల ప్రతినిధి కాట్రాజు శ్రీను, జేఏసీ నాయకులు కుర్సం సీతారాములు, ముక్తి భాస్కరరావు, చిగుర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసికి పునాదులుగా వున్న ఏజెంట్లను
# నష్ట పరచడమే కేంద్ర ప్రభుత్వం ఎజెండా



VALI MODIL SAB
SOUTH CENTRAL ZONE
TREASURER
6:45 PM



South Central zone general secretary



Forwarded
B.JAYARAMA
SOUTH CENTRAL ZONE
PRESIDENT

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎల్ఐసిని కార్పోరేట్ల పరం చేయడానికి అడుగడుగునా అడ్డు పడుతున్న ఎల్ఐసి ఏజెంట్లను నష్ట పరచడమే కేంద్ర ప్రభుత్వం యొక్క ఎజెండాగా మారిందని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి పి.జి.దిలీప్ విమర్శించారు. ఖమ్మంలో జరుగుతున్న ఎల్ఐసి ఎఒఐ సౌత్ సెంట్రల్ జోనల్ 6వ మహాసభల రెండవరోజు మహాసభ ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల పొదుపు విధానానికి ఎల్ఐసి ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. అటువంటి ఎల్ఐసిని కేవలం కొందరు కార్పొరేట్ సంస్థల యజమానుల కోసం ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఐఆర్డిఎఐ ని అడ్డు పెట్టుకొని ఏజెంట్లకు నష్టం కలిగించే పనులు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఏజెంట్ల కమీషన్ తగ్గించడం, క్లా-బ్యాక్ కమీషన్ విధానం తీసుకుని రావడం, బీమా సుగం పోర్టల్ ప్రతిపాదన, పాలసీ పోర్టబిలిటి, కమీషన్ విధానం మ్యూచువల్ ఫండ్ కంపెనీల మాదిరిగా వుండాలనే ప్రతిపాదన మొదలైనవన్నీ ఇందులో భాగమేనన్నారు. ఇది ఏజెంట్లకు పరీక్షా సమయమని, ఇటువంటి సమయంలోనే ఏజెంట్ల ఐక్యత చాటాలన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న యూనియన్ సభ్యత్వాన్ని మూడు రెట్లు పెంచుకోవాలన్నారు. ఎల్ఐసి ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను పాలసీ దారులు కూడా వివరిచి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఆల్ ఇండియా అధ్యక్షులు సురజిత్ కుమార్ బోస్, జోనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యల్. మంజునాథ్, పి.యల్. నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాళ్ళూరి శ్రీనివాసరావు, తన్నీరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జోనల్ కమిటి నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బి. జయరామ, పి.యల్. నరసింహారావు**

మహాసభ 141 మందితో నూతన కౌన్సిల్, 69 మంతో కమిటీని, 27 మందితో ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా బి.జయరామ, ప్రధాన కార్యదర్శిగా పి.యల్. నరసింహారావు, ట్రెజరర్ గా వలి మొహిద్దీన్, ఉపాధ్యకులుగా టి.కోటేశ్వరరావు, డి.సి.శివమూర్తి, తాళ్ళూరి శ్రీనివాసరావు, టి.నాగరత్నమ్మ, జి.శ్రీనివాస్, కె.రామనర్సయ్య, యం.నాగరాజు, ఆర్.శివ రుద్రమ్మ, యస్. లింగ వాడియా, ఎ.యస్.లోకేష్ షెట్టర్, కార్యదర్శులుగా కె.కృష్ణా రెడ్డి, జి.రవి కిషోర్, సి.ప్రదీప్, తన్నీరు కుమార్, యన్.ఆర్.ఠాగూర్, జి.జి.సవిత, యం.అరుణ, కె.ఉదయలక్ష్మి, బి.వెంకట్రావు ఎన్నికయ్యారు.

# జూబ్లీహిల్స్ అభ్యర్థి గెలుపు కోసం

**- పది రోజులు ప్రచారంలో పాల్గొన్న**
**-రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని రాష్ట్ర గిద్దం గుల సమస్త చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివశరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పది రోజులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేస్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,రాజీవ్ గాంధీ,కుమ్మరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల వనసమారాధనలో పాల్గొన్న ఆర్జేసీ కృష్ణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కొత్తగూడెం మున్నూరు కాపుల ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనకు హాజరై మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు సాగాలని వాటిలో భాగంగానే ఈ వన భోజనాలని ఈ కార్యక్రమంకు విచ్చేసి మీతో కలిసి గడపటం ఆనందంగా వున్నదని రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ అధ్యక్షులు శ్రీ కొండా దేవయ్య అన్నారు..కాసా హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మున్నూరు కాపు రాష్ట్ర, జిల్లా మరియు కొత్తగూడెం మున్నూరు కాపు సోదరులు-సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. రాష్ట్ర మున్నూరు కాపు సీనియర్ నాయకులు శ్రీ యడవల్లి కృష్ణ, వనమా రాఘవ, ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,మరియు య స్ బి ఐ టి ,ఆర్ జేసి విద్యా సంస్థల అధినేత ఆర్ జె సి కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, సీనియర్ మున్నూరు కాపు నాయకులు కనకం జనార్ధన్, మున్నూరు కాపు ట్రస్ట్ కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, మున్నూరు కాపు రాష్ట్ర యూత్ నాయకులు మాటేటి రవి మరియు కొత్తగూడెం మున్సిపాలిటీ మరియు చుట్టు ప్రక్కల మండలాలుమున్నూరు కాపు సోదరులు-సోదరీమణులందరు అధిక సంఖ్యలో పాల్గని ఆట-పాటలతో ఆనందముగా గడిపారు..

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 10 నవంబర్ 2025



## యంగ్ ఇండియన్ బ్లడ్ డోనట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- రక్తం తీసుకున్న వారు మరో ముగ్గురికి రక్తదానం చేయమని చెప్పండి
- ఎస్పి రోహిత్ రాజు

9లో



# పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం
- బిటిపిఎస్ లో యువతకు అవకాశాలు
- జానంపేటలో పార్టీ చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం



**మణుగూరు ఆర్ సి / పినపాక, సూర్య (మేజర్ న్యూస్)**
పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని..అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఆదివారం పినపాక మండలం జానంపేట గ్రామంలో ఆయన పర్యటిం చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చినప్పటికీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ అప్పులకు వడ్డీ కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు ఇవ్వని గ్రామం అంటూ తెలంగాణలోనే లేదన్నారు. సంక్షేమ పథకాలు అందించ డంలో ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేసే వారమ న్నారు. కానీ బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు డ్రామాలు ఆడుతున్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కావాలని కోర్టుకు వెళ్లి బీసీలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించాలన్నారు.

మిగతా 2లో



## అవినీతి వలలో అశ్వారావుపేట సహకార సంఘం

- లక్షల నిధులు మాయమయ్యాయా?
- కార్యదర్శిపై లక్షల నిధుల దుర్వినియోగం ఆరోపణలు
- అధ్యక్షుడు, పాలక మండలి బాధ్యతలో నిర్లక్ష్యం
- రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసిన సంఘం వ్యవహారాలు

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్)**
: ఒకప్పుడు రైతుల ఆధారంగా నిలిచిన అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎ సిఎస్) ఇప్పుడు అవినీతి, అక్రమాల అడ్డాగా మారిపోయిందని విచారణా నివేదికలు తెలుస్తున్నాయి. సహకార వ్యవస్థ అంటే పరస్పర నమ్మకం, ప్రజా నిధుల సద్వినియోగం. కానీ ఇక్కడ మాత్రం ఆ నమ్మకాన్నే కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టినట్లు తాజా వివరాలు సూచిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు నియమించబడిన విచారణాధికారి 2020–21 నుండి 2024–25 వరకు పిఎసిఎస్ వ్యవ హారాలను పరిశీలించి నివేదిక సమ ర్పించారు. అందులో మాజీ కార్యదర్శి మానేపల్లి విజయబాబు తీవ్ర ఆర్థిక అవకతవకలు, విధుల్లో నిర్లక్ష్యానికి పాల్పడ్డారని స్పష్టంగా పేర్కొన్నారు

మిగతా 2లో

## భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
జిల్లాలోని భూసమస్యల పరి ష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నం దున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజల భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యా లయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు.కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజల భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునే వారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ లో తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారా నికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

### తీన్మార్ మల్లన్న, ఆర్ కృష్ణయ్యల ఉద్యమం

## బీసీల వైపా.. అగ్రకులాల వైపా..?



- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నిలబడ్డ బిసి బిడ్డను గెలిపించుకో వడం బీసీ లందరి బాధ్యత కాదా...?
- ఇల్లందు బీసీ నాయకుల ప్రశ్న

2లో



### అమరుల ఆశయాల సాధనకు

## పునరంకితమవుదాం

- పార్టీ విస్తరణకు కేశవరావు చేసిన కృషి మరువలేనిది
- సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

3లో

సూర్య




## పాత్రికేయుడు పెండ్యాల విజయభాస్కర్ ను
# సన్మానించిన వాసవి క్లబ్

- పాత్రికేయ సేవలకు గుర్తుగా ప్రశంసా పత్రం,మోమెంటో అందచేత

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

జూలూరుపాడు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికే యులు పెండ్యాల విజయభాస్కర్ ను సికింద్రాబాద్ శ్రీపురి కాలనీ కాకా గూడలోని వాసవి క్లబ్ ఇంటర్నేష నల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో ఘనంగా సన్మానించారు.కలం యోధులకు మందార మాల అనే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజ యభాస్కర్ పాత్రికేయ వృత్తిలో చేసిన సేవలకు ఇంట ర్నేషనల్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ, ప్రోగ్రాం కన్వీనర్, స్పాన్సర్ దోసపాటి వెంకటేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ కమి షనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ల చేతుల మీదుగా మోమెంటో, మీడియా రత్న అవార్డు సర్టిఫికెట్ అను అందించి శాలువాతో ఘనంగా సత్కరించి అభినంద నలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య కలం యోధులను ఒకే వేదికపై తెచ్చి సత్కారం అందజేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ,దోసపాటి వెంకటేశ్వర రావు, సమాచార శాఖ కమిషనర్ అయోధ్య రెడ్డి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులకు పెండ్యాల విజయభాస్కర్ ధన్యవాదములు తెలిపారు.

## తీన్మార్ మల్లన్న, ఆర్ కృష్ణయ్యల ఉద్యమం
# బీసీల వైపా లేక అగ్రకులాల వైపా..?

- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నిలబడ్డ బిసి బిడ్డను గెలి పించుకో వడం బీసీలందరి బాధ్యత కాదా...?
- ఇల్లందు బీసీ నాయకుల ప్రశ్న



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

నిన్న,మొన్నటి వరకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, బిసి నాయకులు కలిసి ముకుమ్మడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పోరాటం నిర్వహించింది బిసి బిడ్డలను గెలిపించుకోవడానికా లేక అగ్ర వర్గాలను గెలిపించుకోవడానికా అని ఇల్లందు బిసి నాయకులు ప్రశ్నించారు. గురువారం జరిగిన బిసి నేతల సమావేశంలో పలువురు మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ కులానికి సంభందించిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇచ్చినప్పటికీ పలికిన బిసి నేతలు ఎందుకు ప్రచారం చేయడం లేదని వారు ప్రశ్నించారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీసీ వారు ఎందుకు గెలి పించడానికి ముందుకు రావడం లేదనీ,తీన్మార్ మల్లన్న బీసీ పార్టీ నవీన్ యాదవ్ కు ఎందుకు సపోర్ట్ చేయడం లేదని వారన్నారు. అయితే దీన్నిబట్టి తీన్మార్ మల్లన్న, కృష్ణయ్యలు కేవలం మాటలు మాట్లాడడానికి తప్ప చేతలకు పనికిరారని స్పష్టమవు తున్నదని వారు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున రాష్ట్ర బంధు నిర్వహించా రనీ, దీనికి అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ,తెరాస ,టీడీపీ,తమ మద్దతు ఇచ్చారనీ, ఆర్ కృష్ణయ్య బీజేపీ రాజ్యసభ సభ్యులు కూడా దీనికి ముందు నడిచి బిసి అభ్యర్థికి న్యాయం చేయలేకపోతున్నార న్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ ఇస్తే, టీఆర్ఎస్, బిజెపి లు అగ్రకులానికి చెందిన వారికి టికెట్ ఇచ్చారని, ఈ విషయం తెలుసుకోకుండా బీసీ నాయకులు ప్రవర్తించడం ఉద్యమానికి తీరని అన్యా యమని పేర్కొన్నారు.ఈ సమావేశం లో ఇల్లందు పట్టణ బీసీ నేత గోచికొండ సత్యనారాయణ,సింగు నాగేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్, ప్రధాన కార్యదర్శి, బి. సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, ట్రెజరర్,కొండూరు సత్యనారా యణ ఆర్గనైజింగ్ సెక్రటరీ,కోడి రాజేందర్ సెక్రటరీ , ప్రతాప్ గౌడ్ పాల్గొన్నారు.



# పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదించాలన్నారు. అనంతరం జానంపేట ఎస్సీ కాలనీ నుండి 40 కుటుంబాలు ఎమ్మెల్యే పాయం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ కొండంత అండగా ఉంటుందని తెలిపారు.రా బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ధన ప్రవాహంతో గత బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో పాలు పోక తప్పుడు ప్రచారాలు చేస్తున్నార న్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్తార న్నారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ప్రతిప క్షాల నోరుమూయించాలన్నారు. అనంతరం జానంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఇల్లు రాని ప్రతి పేదవాడికి ,అర్హుడికి ఇల్లులు రెండో విడతలో కేటాయిస్తామని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు బోడ రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్, మాజీ ఎంపీటీసీ హరీష్, కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, రాజేష్, చంద్రరావు, లక్ష్మణ్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవినీతి వలలో
# అశ్వారావుపేట సహకార సంఘం

(మొదటిపేజీ తరువాయి)

**-నిధుల దుర్వినియోగం -కల్పిత ఖాతాల సృష్టి :**

విచారణ ప్రకారం, నారావారిగూడెంలోని వైఎస్ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం, కొబ్బరి పెంపకందా రుల సంఘం పేర్లతో కల్పిత ఖాతాలు సృష్టించి రూ.4,55,665/- నిధులను దుర్వినియోగం చేసినట్లు తేలింది. ఎరువుల అమ్మకాల రికార్డులు పరిశీలించగా, ఆ మొత్తాన్ని తిరిగి పొందడంలో కార్యదర్శి విఫలమయ్యాడు. అంతేకాక, చట్టపరమైన చర్యలు తీసుకోకుండా అక్రమ లావాదేవీలను దాచి పెట్టాడని నివేదికలో పేర్కొన్నారు. 2024 సెప్టెంబ రులో రూ.1.45 లక్షలను కార్యదర్శి సస్పెన్స్ ఖాతాగా మార్చి, కారణం లేకుండా ఖాతాల్లో నమోదు చేయకపోవడం కూడా విచారణలో బయ టపడింది. అలాగే వరి వ్యాపారం, నిర్వహణ ఖర్చుల పేరిట రూ.4.59 లక్షల వరకు కల్పిత ఖర్చులు చూపినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

**-అధ్యక్షుడు, పాలక మండలి నిర్లక్ష్యం -వ్యవస్థ పతనం :**

మాజీ కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతుండగా, పిఎసిఎస్ అధ్యక్షుడు మరియు పాలక మండలి పర్యవేక్ష ణలో పూర్తిగా విఫలమయ్యారని విచారణాధికారి వ్యాఖ్యానించారు. సహకార చట్టం ఇచ్చిన బాధ్యత లను విస్మరించి, నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా సంఘానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. దమ్మపేట మార్కెట్ కమిటీ పిఎసిఎస్ కు సరఫరా చేసిన టార్పాలిన్లు, పాడీ క్లీనర్లు, తేమ కొలిచే




యంత్రాలు, తూకం యంత్రాలు తదితర పరికరాలు ఇప్పటివరకు తిరిగి ఇవ్వకపోవడం కూడా రికార్డుల్లో తేలింది. ఇది కేవలం వస్తువుల గల్లంతు కాదు, సహకార విలువల గల్లంతు అని రైతులు వ్యాఖ్యాని స్తున్నారు.

**-రైతుల విశ్వాసం దెబ్బతింటే - సహకార వ్యవస్థ కూలిపోతుంది**

ప్రజల విశ్వాసంతో నడిచే సంస్థల్లో నిధుల దుర్విని యోగం జరగడం అత్యంత ఆందోళనకరం. ఇలాంటి సంఘటనలు సహకార స్ఫూర్తికి మచ్చలుగా మిగిలి పోతాయి. విచారణలు కాగితాలకే పరిమితం కాకుండా, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకో వడం ద్వారా మాత్రమే రైతుల నమ్మకాన్ని పునరుద్ధ రించవచ్చు. మహేష్ గుప్త...కొల్మె శిల్ప వివాహానికి పబ్బ మహేష్ గుప్త అందజేత.

## మాస పత్రిక సబ్ ఎడిటర్‌గా
# కె.వి.రమణ నియామకం

*-హర్షం వ్యక్తం చేసిన భద్రాచలం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్...*



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
పిఆర్ టియు టీఎస్ సంఘ మాస పత్రిక సబ్ ఎడిటర్ గా రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షులు కె .వి .రమణ నియామకం పట్ల పిఆర్ టి నాయకులు ,సభ్యులు హర్షం వ్యక్తం చేశారు .27 సంవత్సరాలుగా పి ఆర్ టి యు సంఘానికి చేస్తున్న అవిరళ కృషికి తగిన గుర్తింపు లభించిందని తెలిపారు .రాష్ట్రనా యకులు ధనికొండ శ్రీనివాస రావు ,దశమిబాబు ,సురేష్ బాబు,జిల్లా అధ్యక్ష ,కార్యదర్శిలు నరసయ్య ,ప్రభాకర్ మండల నాయకులు బి. కృష్ణ ,రామకృష్ణ ,దగ్గుబల్లి శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# అమరుల ఆశయాల సాధనకు పునరంకితమవుదాం

- పార్టీ విస్తరణకు కేశవరావు చేసిన కృషి మరువలేనిది
- సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని




**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)**
పేదవర్గాల అభ్యున్నతికోసం, పార్టీ విస్తరణకు నిరంతరం కృషిచేసిన అమరుల ఆశయాల సాధనకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పున రంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ, ఏఐకే ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు భాగం కేశవరావు సంతాప సభ మండలంలోని కేశవరావు స్వగ్రామం కొత్త అంజనాపురం గ్రామంలో ఆదివారం జరిగింది. సంతాపసభకు ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తదితరులు కేశవరావు చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్, పరిసర ప్రాంతాల్లో పార్టీ విస్తరణకు కేశవరావు యెనలేని కృషిచేశారని, అనేక ప్రజా, రైతు ఉద్యమాలు నిర్మించి సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషిచేశారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుడిగా ప్రతి పోరాటంలో అగ్రభాగాన నిలిచాడని కొనియా డారు. అయన ఆశయాలు సాధించేందుకు నేటితరం నాయకులు, కార్యకర్తలు కృషిచేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, భాగం కృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల
# అధికారులు హాజరు కావాలి

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమ స్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికా రులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.





# కోలాహలంగా..కబడ్డీ పోటీలు..

- ఏడూళ్ల బయ్యారం దేశానికే ఆదర్శం కావాలి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ఆర్ సి/పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-**
ఏజెన్సీ ప్రాంతమైన ఏడూళ్ల బయ్యారం గ్రామంలో 69వరాష్ట్రస్థాయి అండర్ 17 బాల,బాలికల కబడ్డీ క్రీడలు కోలాహలంగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడల నిర్వహణ రాష్ట్రానికే కాకుండా దేశానికి సైతం ఆదర్శంగా నిలవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన పినపాక మండలం ఏడూళ్ల బయ్యారంలో జరుగుతున్న కబడ్డీ క్రీడలను పరిశీలించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను అడిగి ఏర్పాట్లు, వసతి, భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారు లకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీ లించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డిం చడమే కాకుండా విద్యార్థులలో కలిసి భోజనం చేశారు. కంది ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం గర్వకారణం అని చైర్మన్ కంది సుబ్బారెడ్డిని అభినందించారు. సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పీడీలను, ఎంపీఓ వెంకటేశ్వర్లరావును అడిగి ఏర్పాట్లు వివరాలను తెలుసుకుని అభినందిం చారు. ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ వెంక టేశ్వర్లరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంఈఓ నాగయ్య, స్పోర్ట్స్ సెక్రటరీ నరేష్, ఎస్ఐ సురేష్, పిడి వీరన్న, పూర్వ విద్యార్థులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా ఆర్యవైశ్యుల వన సమారాధన

- వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు పట్టణ శివారులోని ఒక మామిడి తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలలో సందడి చేశారు. కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో తొలుత భక్తి భావంతో వాసవి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి శివ కేశవ నామస్మర ణంతో ఆధ్యాత్మికన్ని చాటుకున్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినే టర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ కార్తీకమాసం చాలా పవిత్రమైన మాసంగా భావించి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికాన్ని ఆధ్యా త్మికాన్ని పెంపొందించేలా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరితో స్నేహపూరిత మైన ప్రయాణం చేస్తూ సేవా భావంతో కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధారా ప్రసాద్, పెద్దలు మాడ లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం యువ నాయకులు పైడి సాయికుమార్, ప్రదీప్, పోసి, వినోద్, సురేష్, సతీష్, దారా రాణి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# నవభారత్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ...

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ స్కూల్ ఎనిమిదవ తరగతి విద్యార్థిని అడుసుమిల్లి ప్రపస్తి చిత్రలేఖనంలో విశేష ప్రతిభ కనబరిచింది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, నంబూరు లో నిర్వహించిన అంతర్జాతీయ బాలల దినోత్సవం లో పాల్గొని సీనియర్ విభాగంలో తన సత్తా చాటి ప్రథమ బహుమతి సాధించింది. శనివారం జరిగిన ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతినందుకుంది. గత సంవత్సరం సైతం ఎన్టిపిసి వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో ద్వితీయ బహుమతి తో పాటు రూ 30 వేలు బహుమతి పొందడం గమనార్హం. పాల్వంచకు చెందిన విద్యార్థిని ప్రతిభను పలువురు పుర ప్రముఖులు, అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు ప్రశంసించారు.

# ఘనంగా ఏటిఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు...



**భద్రాచల ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.. ఆదివారం జరిగిన ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలకు ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఏటిఏ జెండాను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ 2012 సంవత్సరంలో స్థాపించిన నాటి నుండి నేటి వరకు అనేక ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించిందని, ఏజెన్సీలో 100% పదోన్నతులు సాధించి పెట్టిందని, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులకు అదనపు అడిషనల్ ఏజెన్సీ అలవెన్స్ జీవోను సాధించిపెట్టిందని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంతంలో లోకల్ క్యాడర్ నందు ఆదివాసులకు ఉద్యోగ కల్పనకు భారత రాజ్యాంగం ఆర్టికల్ 244(1) అనుసరించి ఐదవ షెడ్యూల్ పేరా (2) ప్రకారంగా ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ తీర్మానం చేసి, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో "ప్రత్యేక చట్టం" తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గత జీవో ఎంఎస్ నెంబర్ 3 ప్రకారంగా పొందిన లోకల్ బాడీ ఉద్యోగులలో రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే 22 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ పొందలేదని, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 610 మండలాల్లో కేవలం ఏజెన్సీ ప్రాంతం 50 మండలాల్లో మాత్రమే ఉందని, ఈ చిన్న ఏరియాలో సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ 50% రిజర్వేషన్ మించలేదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మరొక జీవో ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్ –2 భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్ గ్రేడేషన్ ప్రక్రియకు ప్రత్యేక చొరవ చూపాలని, అప్గ్రేడ్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయ మరియు బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియమకాలు చేపట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏటిఏ రాష్ట్ర కార్యదర్శులు సోయం హనుమంతరావు, కల్లూరి బొర్రయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి సవలం వీరస్వామి, జిల్లా సంయుక్త కార్యదర్శి కొర్స చిట్టిబాబు, సోడి శ్రీదేవి, కాక కృష్ణవేణి, కారం గాంధీ, సోయం కృష్ణ, సోడి సత్యప్రసాద్, సోయం రమేష్ బాబు, నాగభూషణం, రఘు, కుర్సం శ్రీను , గట్టుపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.




### సిబిఎస్ఈ - 2026 జాతీయ స్థాయిలో
# సెలెక్ట్ అయిన పాల్వంచ విద్యార్థులు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

సికింద్రాబాద్ బోయినపల్లిలోని సెయింట్ పీటర్ హై స్కూల్లో నవంబర్ 6, 7 తేదీల్లో జరిగిన సీబీఎస్ఈ– సైన్స్ ఎగ్జిబిషన్ – 2026, లో మరియు గుంటూరు బాలోత్సవ్ 2026 , నానో ప్లాస్టిక్ వరదల నుండి రక్షణ అనే ప్రాజెక్ట్అద్భుతంగా ప్రదర్శించారు. పాల్వం చకు చెందిన పీ. రోడా గ్రేస్, క్రిషి అట్లూరి (నవరత్ పబ్లిక్ స్కూల్, 8వ తరగతి) అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలిచారు.ఈ ప్రతిభావంతులైన విద్యార్థులు డిసెంబరులో ఢిల్లీ లో జరగనున్న జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించనున్నారు. వారి విజయంపై అధికారులు, నవభారత్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.వి కే . ప్రసాద్, మెంటర్ షేక్ కాజా, గుంటూరు బాలోత్సవ్ యాజమాన్యం స్కూల్ యాజమాన్యం, అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, కొత్తగూడెం జిల్లా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలియజేశారు.జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.




# ఈ నెల 19న మెగా జాబ్ మేళా




**-పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఈ నెల 19 వతేదీన నిర్వహించబోయే జాబ్ మేళా పోస్టర్ ను ప్రజా భవన్, క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఈ నెల 19 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ,మణుగూరులో హైదరాబాద్, బెంగళూరు, వంటి నగరాలకు చెందిన 100కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరవుతారని, మణుగూరులో 4,000 మంది పైచిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ ఎంసీఏ పోస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్, చదివిన విద్యార్థిని విద్యార్థులు, ట్రాన్స్ జెండర్స్, చెవిటి మూగ దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించబడునని తెలిపారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. మెగా జాబ్ మేళాకు హాజరు కావలసిన వారు ముందుగా .హెచ్ ఆర్ హెల్ప్ లైన్ 9640208140, 9032828140 నెంబర్ కి కాల్ చేసి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఏరియా జి ఎం దుర్గం రామచందర్ , ఎస్వోటూ జిఎం శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజీఎం సేఫ్టీ డి వెంకట రామారావు, ఏజిఎం ఐ ఈ డి సిహెచ్ రాంబాబు, డి జి ఎం పర్సనల్ ఎస్ రమేష్, డి జి ఎం సివిల్ బి శివ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ బి మధు నాయక్, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ శ్రీరాముల అశోక్ కుమార్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎల్ దయాకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగ్ శ్రీనివాస్, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టివి సుబ్బారెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీస్తు ప్రేమను కలిగి ఉండటమే లోకానికి రక్షణ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చ్ ప్రధాన ద్వారం వద్ద యేసు క్రీస్తు ప్రతిమను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం కతోలిక పీఠం జ్యూడి షల్ వికార్ (భూమి, ఆస్తుల పరిరక్షణ)ఫాదర్ బట్టు జయరాజు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. అనంతరం ఏసు భక్తులకు సందేశాన్ని వినిపించారు. దైవ కుమారుడు యేసు క్రీస్తు బోధిం చిన ప్రేమ, క్షమ, త్యాగం మానవ జీవితానికి అన్వయించుకొని ఇతరులతో శాంతి సమా ధానం కలిగి జీవిస్తే ప్రపంచంలో శాంతి సామరస్యం పరిఢవిల్లుతుందన్నారు. యేసు పేదల,దీనుల పట్ల జాలి దయ కరుణ కలిగి జీవించి ఆచరించి ఇతరులకు బోధించారని తెలిపారు.ఆయన వారసత్వంగా ప్రజలకు సువార్తను బోధించటానికి విశ్వ కతోలిక శ్రీ సభ ప్రత్యేకంగా గురువులను ఏర్పాటు చేసిందని వివరించారు. క్రీస్తు బోధనలతో పాటు విద్యా,వైద్యం,సాంఘీక సేవలు చేస్తున్నట్లు చెప్పారు. ఖమ్మం భద్రాచలం ప్రధాన రహదారి ప్రక్కన తిరు హృదయ స్వరూపం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. దీని ద్వారా ప్రజలు ప్రయాణికులకు ఆశీర్వాదకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక విచారణ కర్తలు ఫాదర్ కూరపాటి లూర్థు కిరణ్, సిస్టర్స్ కాన్వెంట్ సుపీరియర్ సౌమ్య,సిస్టర్స్ ఆర్తి, ఆశా, మారియో, అల్ఫోన్సా ఆంటోనియో, సంఘ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నీ తానై...ఏర్పాట్లలో నిమగ్నమై..

## అందరిచే శభాష్ అనిపించుకుంటున్న ఎంపీఓ

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
ఏజెన్సీ ఏరియాలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అంటే మామూలు విషయం కాదు.ముందుగా పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు. మంచి నీరు ఇలా అనేక పనులు చేయించే బాధ్యత చాలా పెద్దది.కానీ ఏడూళ్ల బయ్యారంలో జరుగుతున్న అండర్– 17 బాల,బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణలో అన్నీ తానై..ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమై అధికారులచే శభాష్ అని అనిపించుకుంటున్నారు ఎంపిఓ కె. వెంకటేశ్వరరావు మండలంలోని వివిధ శాఖల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ఏర్పాట్లలో ఎక్కడా లోటు రాకుండా చూసుకుంటున్నారు. మరి ఇలాంటి అధికారులు



ఉంటే ఇలాంటి క్రీడా పోటీలు నిర్వాహణ సులువుగానే మారుతుంది. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పది రోజులు ముందుగానే ఏడూళ్ల బయ్యారం గ్రామాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడంలో ఆయనదే ప్రముఖ పాత్ర అని చెప్పవచ్చు. ఏర్పాట్లను చూసిన అధికారులు, అనధికారులు, క్రీడాకారులతో పాటు ఎమ్మెల్యే కూడా అభినందించారు



# శివసేన రెడ్డితో ప్రచారంలో పాల్గొన్న గద్దల రమేష్పా

**ల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి తో షేక్ పేట్ డివిజన్ ఇంచార్జ్ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నియోజక వర్గ ఓటర్లకు వివరించారు.

# అధిక సంఖ్యలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకున్నారు. ఇట్టి కార్యక్రమములలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పాపారావు, సిబ్బంది, పాల్గొన్నారు.





# ఘనంగా ప్రముఖ న్యాయవాది ఎం ఏ రజాక్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం ఓల్డ్ డిపో సమీపంలోని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్. నయీమ్ ఖురేషి కార్యాలయంలో ప్రముఖ, సీనియర్ న్యాయవాది ఎం.ఏ.రజాక్ జన్మదిన వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా రజాక్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ మొందు రాజ మల్లు, డాక్టర్ మద్దెల శివ కుమార్ , సీనియర్ జర్నలిస్ట్ ఎం. ఏ. వహాబ్,ఎడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాదిరి, మైనారిటీ నాయకులు షేక్ సమిద్దీన్, ఎండీ షరీఫ్, సైద్ మొయిన్ ,ఇక్బాల్ ఖురేషి,ఎండీ.జమాల్, జుబేద్ ఆలం, ఎండీ యకూబ్ ఖాద్రి, అబ్దుల్లా,ఎండీ హమీద్, ఇర్ఫాన్, అన్వర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

- ఆర్యవైశ్య వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**
కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లోని లక్ష్మి గార్డెన్స్, లక్ష్మీదేవిపల్లి మండలం యల్లావుల పాపారావు తోటలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య వనసమారాధన సామూహిక వనభోజనాల కార్యక్రమాలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గ వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు, సోదర భావాలు పెంపొందుతాయని, ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా రంగాల్లో ఆర్యవైశ్యులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు. పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్నారని, ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులను అభినందించి ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు.







# చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా!

- **విద్యా దానం మహాదానం,**
- **దేశభక్తి ఆలాయాలే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు.**
- **పదిమంది విద్యార్థుల విద్యా బాధ్యతలను తీసుకున్న**
- **విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు.**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**

చదవాలిరా...! ఎన్ని ఆటంకాలు వచ్చినా...!! చదువు లేకపోతే బ్రతుకు పెద్ద సున్నరా... అని దిశా నిర్దేశం చేసిన మన విద్యా సంస్కర్తల స్ఫూర్తిని ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రహించాలని, శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణం, కూలీలైన్ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో జరిగిన విద్యార్థుల, తల్లిదండ్రుల, పాఠశాల కమిటీ, పుర ప్రముఖుల కమిటీ, కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ సరస్వతి శిశు మందిరాలు దేశవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థుల భవితవ్యానికి, దేశభక్తికి నిలయంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. శిశు మందిరాలలో ప్రాంతీయ భాష, దేశ భాష తోపాటు సదాచారం, సంస్కృత విద్యలతో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలయ్యాయని ఆయన అభివర్ణించారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లిదండ్రులన్నా దైవ సన్నిధులురా!! అనే దృక్పథం, దేశభక్తి, శిశు తరగతుల నుండి అలవడుతాయన్నారు. పాఠశాలలో చదివే పదిమంది పేద విద్యార్థులకు ఆయన పాఠశాల ఫీజును స్కాలర్షిప్ గా ప్రకటించారు. పాఠశాలకు అవసరమైన, విద్యార్థులు కూర్చునే బల్లలను, టెలివిజన్ ను బహూకరించారు. దేశభక్తి ధ్యేయంగా సాగుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాసంస్కర్తలు స్కాలర్షిప్లు ఇచ్చుటకు ముందుకు రావాలని, విద్యాదానం మహాదానమని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్ధికి విద్యా సంస్కర్తలు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శిశు మందిరాల కమిటీలో సాగుతున్న ప్రతీ విద్యా సంస్కర్త పాఠశాలకు ఏదో ఒక రూపేనా సహకరించి అభివృద్ధికి దోహదపడాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. “నాకు దేశం ఏమిస్తుంది ? నాకు ఎవరు ఏమిస్తారు” ? అనే విషయాన్ని మనసు నుండి తీసివేసి, నేను దేశానికి ఏమి చేయగలను ? నేను పాఠశాలకు ఏ మేరకు సహాయ సహకారాలు అందించగలను ? అనే విషయంపై ప్రతి ఒక్క విద్యా సంస్కర్త, కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, హితకారిణి సమాజం దృష్టి సారించి దేశభక్తి, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తల్లిదండ్రుల, కుటుంబ గౌరవ మర్యాదలు అలవరిచే శిశుమందిరాలకు సహాయ సహకారాలను అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి ఆర్.ఎస్. రామానుజమ్ మాట్లాడుతూ పాఠశాల ప్రభుత్వ గుర్తింపు అనుమతులతో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విషయ సూచనల ప్రకారం 1994 నుండి కొత్తగూడెం కూలీ లైన్ లో శ్రీ సరస్వతీ శిశుమందిర్ దినదినాభివృద్ధి చెందుతూ వర్ధిల్లుతుందని అన్నారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠం అనుబంధంగా నడిచే శ్రీ సరస్వతీ శిశుమందిరాల ఆచార్యులకు విద్యా పీఠం ప్రత్యేక శిక్షణను అందిస్తూ, దేశ భక్తిని పెంపొందించే దిశగా పాఠశాలను నిర్వహిస్తుందని అన్నారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ కమిటీలోని సభ్యులైన అందరు విద్యా సంస్కర్తలు సహాయ సహకారాలు అందిస్తే పాఠశాల అభివృద్ధి ఇంకా ముందంజలో ఉంటుందని వారు హితవు పలికారు. పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశుమందిరాలు విలువలతో కూడిన సదాచారం, ఆధ్యాత్మిక, సాంకేతిక, వైజ్ఞానిక విద్యను అందించుటలో కార్యదీక్షతో సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, ఆచార్యులు, శ్రీ సరస్వతీ శిశుమందిర్ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితీ అధ్యక్షులు పిల్లి రాజేశ్వరరావు ప్రబంధకారిణి, సభ్యులు మోడెమ్ మోహన్ రావు, ప్రధానాచార్య జి. స్రవంతి, గణిత శాస్త్ర విభాగ ఆచార్య రజిని, ఇంగ్లీష్ విభాగ ఆచార్య కల్పన, సైన్స్ విభాగ ఆచార్య కల్పన, సామాజిక శాస్త్రం ఆచార్యులు సాహిత్య, కిండర్ గార్డెన్ విభాగ ఆచార్యులు పద్మ, నర్సరీ విభాగ ఆచార్యులు ఆఫ్రిన్ లు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్తగూడెం మున్నూరు కాపు వనభోజనాలు

- **వనమా రాఘవేంద్ర ను సత్కరించిన మున్నూరు కాపు సభ్యులు**
- **కాపు అంటే కులం మాత్రమే కాదు, సామాజిక సేవ, ప్రేమ, ఆప్యాయతకు ప్రతీక**
- **వనమా రాఘవేందర్**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**



మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం లోని సెంట్రల్ పార్క్ వద్ద కార్తీక మాస వనసమారాధన వనభోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి వనమా రాఘవేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వనమా రాఘవేందర్ ను వేదిక వద్దకు ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వనమా రాఘవేందర్ మాట్లాడుతూ కాపు కుటుంబ సభ్యులను ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తిరుపతిని నిర్మించింది మన కాపు కులస్తుడు శ్రీకృష్ణ దేవరాయల అని, ఎస్వీ రంగారావు లాంటి మహానటుడు కూడా మన కాపు కులస్తుడు అని గుర్తు చేసారు. మనమందరం ముందుకు వెళ్లాలని ఎంతో ఐక్యతతో మనమందరం కలిసి మెదగుతూ ఎదగాలని కాపుల ఐక్యత చాటాలని రాజకీయంగా ఆర్థికంగా ప్రతి దాంట్లో ముందుండాలన్నారు. కాపులకు ఎప్పుడు ఎక్కడ అన్యాయం జరిగిన కలిసి పోరాడాలని, కాపులను బీసీ లో నుండి తీసే కుట్ర జరుగుతుందని ఒకవేళ అదే జరిగితే మనమందరం కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. కాపు కులం అంటే ప్రేమ ఆప్యాయత మానవత్వం సామాజిక సేవకు ప్రతీక అన్నారు. వనమా కుటుంబం కాపు కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో మనమందరం ఇటువంటి మహత్రమైన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేసి మన ఐక్యతను పెంపొందించాలని ఇంతటి గొప్ప కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి గౌరవించిన కాపు



కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, కాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్షపరులు లక్ష్మి నరసింహా స్వామి దర్శనం

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో అయ్యప్ప దీక్షపరులు గురుస్వామి రణం మల్లికార్జున్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని మంగపేట మండలం మల్లూరు గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని అయ్యప్ప భక్తులు ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు భద్రం,రాజబాబు, భరత్, జనార్ధన్, నాగేష్ వెంకన్న,శేఖర్, సాగర్, సాయి, నవీన్, వెంకటేశ్వరు, వినయ్, నితీష్, నిఖిల్, విశ్వనాథం, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల...చలో ఢిల్లీ

- పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలి...
- రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలి...
- ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి....
- రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం...
- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు... తోటమల్ల రమణమూర్తి.



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**

శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలని జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి డిమాండ్ చేశారు.రాజ్యాంగపరమైన హక్కుల సాధన కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో రాజ్యాంగ హక్కుల సాధన సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్ చిట్టిమల్ల సమ్మయ్య, సూచనల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు నేతృత్వంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు సెనగ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి మాట్లాడుతూ పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, దళితులపై దాడులు అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని,ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలని,శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునర్ సమీక్షించాలని, రాజ్యాంగ విరుద్ధంగా జీవో నెంబర్ 99 రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని కోరుతూ ఈనెల 26న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు స్ట్రీట్, జంతర్ మంతర్ వద్ద జరగనున్న రాజ్యాంగ హక్కుల సాధన సభకు జిల్లాలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి సమన్వయ కమిటీని నియమించారు. ఈ కమిటీకి కన్వీనర్లుగా శనగ ప్రభాకర్, దారా చిరంజీవి, సభ్యులుగా ఏడెల్లి గణపతి,జెట్టి మోహన్, మద్దేటి జయ, పుట్టి శ్రీను లను నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెళ్ల గణపతి, జిల్లా నాయకులు జెట్టి మోహన్, దారా చిరంజీవి, మద్దేటి జయ,పుట్టి శ్రీను, చర్ల మండల అధ్యక్షులు తోటమళ్ళ గోపాలరావు, ఇల్లందు మండల అధ్యక్షులు గుర్రం బిక్షపతి, జిల్లా యూత్ నాయకులు వాసుమల్ల గౌతం,గొర్రెముచ్చు సుధాకర్, చెట్టి కమలాకర్, గుర్రం చెన్నయ్య, గోలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ వర్కింగ్ కమిటీ సమావేశం



- హాజరైన ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**

హైదరాబాద్ లో ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం ఐఎన్టీయూసీ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అలాగే 11ఏరియాల వైస్ ప్రెసిడెంట్స్ లు , కోర్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశం లో ముఖ్యమైన అంశాలు మాట్లాడడం జరిగింది. యూనియన్ బలోపేతం రీఆర్గనైజేషన్ సెంట్రల్, బ్రాంచ్ కమిటీ, సభ్యత్వ నమోదు, డొనేషన్స్ గురించి, కేసి వేణుగోపాల్ తో 25 వేల మంది తో రామగుండంలో పెట్టబోయే మహాసభ గురించి, జెసిసిలో సమావేశంలో అనుసరించాల్సిన విషయాలు, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం చేపట్టిన కార్యక్రమాలు, బలోపేతం కోసం తీసుకునే నిర్ణయాలు, యూనియన్ కమిటీ మార్పు గురించి, అధ్యక్షుల వారి అనుమతితో ఇతర విషయాలా మీద చర్చించారు. ఈ సమావేశం లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఉద్యోగుల ఆబ్సెంటిజం కు సంబంధించిన 150 మస్టర్ల సర్కులర్, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ సంబంధించిన అంశం మీద డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ గురించి అలాగే డిస్మిస్ కార్మికుల సంబంధించిన అంశంపై, సొంతింటి పథకంపై, వీ.కే, ఓ.సి మైన్కు సంబంధించి మన ఉద్యోగులతో బొగ్గు తీసే విధంగా, ఉద్యోగులకు మెడికల్ ఫెసిలిటీ పెంచే విధంగా ఇలా అనేక అంశాల మీద మాట్లాడటం జరిగింది.కోర్ కమిటీ సభ్యులు త్యాగరాజన్, ఆల్బర్ట్, పితాంబర్రావు, కృష్ణంరాజు పాల్గొన్నారు.








# కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలి

- కాంట్రాక్ట్ కార్మికులకు ఖాళీ ఉన్న క్వార్టర్స్ కేటాయించాలి
- కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి
- ఏ.బి.కె.ఎం.ఎస్. కార్యదర్శి మాధవ నాయక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని ఏ.బి.కె.ఎం.ఎస్. కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేసారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ ద్వైవార్షిక మహాసభలు కొత్తగూడెం ఏవి ఫంక్షన్ హాల్‌లో యాదగిరి సత్తయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.బి.కె.ఎం.ఎస్. కార్యదర్శి పి. మాధవ నాయక్, విశిష్ట అతిథులుగా పులి రాజా రెడ్డి, ఎం. రమాకాంత్,చవ్వ మహేష్ , టి.ఎస్. పవన్ కుమార్ (స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు), అపాని శ్రీనివాస్ (వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్.సి.ఎం.కె.ఎస్), వై. సారంగపాణి (ప్రధాన కార్యదర్శి, ఎస్.సి. ఎం.కె.ఎస్) హాజరయ్యారు.ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, ఈ పోరాటం జాతీయ నాయకులు కె.లక్ష్మారెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ మారినప్పటికీ పాత కార్మికులను కొనసాగించాలనే నిబంధనను యాజమాన్యంతో అమలు చేయించగలిగింది భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మాత్రమేనని తెలిపారు.అలాగే, కాంట్రాక్ట్ కార్మికులకు ఐఎంఈ –పిఎంఈ కింద రూ 2,500 చెల్లింపు వ్యవస్థను సింగరేణిలో అమలు చేయించినది కూడా బీఎంఎస్ అని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపు, బోనస్ అమలు, సెక్యూరిటీ గార్డులకు ఖాకి యూనిఫాం అమలు వంటి అనేక సాధనాలు బీఎంఎస్ కృషితోనే సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం క్రింది ముఖ్య అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, ఈ మహాసభలో వాటిపై పలు కీలక తీర్మానాలు ఆమోదించబడినట్లు తెలిపారు.కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో తక్షణమే అమలు చేయాలని,కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు కోల్ ఇండియా విధానంలో వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు నివాస క్వార్టర్లు మరియు వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు అందించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రతా హక్కులు,బోనస్, గ్రాచువిటీ, పింఛన్, సెలవులు మొదలైనవాటిని తక్షణమే అమలు చేయాలన్నారు.అలాగే, ఈ తీర్మానాల అమలుకై దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పులి రాజా రెడ్డి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ప్రకటించారు.అధ్యక్షులుగా చవ్వ మహేష్ , ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలిగా నిర్మల డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఇనుపనూరి నాగేశ్వరరావు , కోశాధికారిగా మాధవ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సెక్రటరీలుగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.కొత్త కమిటీ సభ్యులకు అన్ని నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## 20 రోజులుగా మూతపడి ఉన్న

# హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ

- శ్రీ లక్ష్మి నరసింహ గ్యాస్ డీలర్ వసంతరావు కు హెచ్ పిసిఎల్ నోటిస్
- వినియోగదారులకు సరఫరా చేస్తున్నాం
- హెచ్ పిసిఎల్ సేల్స్ మేనేజర్ పవన్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ హెచ్పి గ్యాస్ ఏజెన్సీ గత 20 రోజులుగా మూతపడి ఉంటోంది.దింతో మండల పరిధిలో ని గ్యాస్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూలూరుపాడు హెచ్ పిసిఎల్ ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ డీలర్ గా వినియోగదారులకు సరఫరా చేసేందుకు వసంతరావు అనె వ్యక్తి 2023లో అనుమతులు పొందాడు.మండలానికి సుమారు 4వేల కనెక్షన్ లను హెచ్పి సిఎల్ కేటాయించింది.లక్ష్మీ నరసింహ గ్యాస్ ఏజెన్సీస్ నిర్వహణ వ్యవహారాలను ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి మేనేజర్ గా వ్యవహరించారు. గత కొన్ని రోజుల క్రితం ఏజెన్సీ మేనేజర్ గా కార్యాకలాపాలు సాగించిన ప్రేమ్ కుమార్ అకస్మాత్తుగా చనిపోయాడు.దీంతో గ్యాస్ ఏజెన్సీ డీలర్ అయిన వసంతరావు కు ప్రేమ్ కుమార్ కుటుంబీకులకు ఆర్థిక లావాదేవీల విషయంలో మనస్పర్థలు ఏర్పడ్డాయని సమాచారం. ఒకరిపై ఒకరు ఆరోపణలు వివాదానికి దారితీసింది.దింతో ఏజెన్సీ డీలర్ నిర్వహణ చేస్తున్న వ్యక్తులకు విభేదాలు తరస్థాయికి చేరడంతో ఇరువురు లక్ష్మి నరసింహ గ్యాస్ ఏజెన్సీకి చెరో తాళం




వేసినట్లు వినియోగదారులు చర్చించుకుంటున్నారు. జూలూరుపాడు మండలంలోని హెచ్ పి గ్యాస్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఏజన్సీస్ ను పునఃప్రారంభించాలని కోరుతున్నారు.

**-డీలర్ వసంతరావు కు హెచ్పి సిఎల్ నోటీసులు**

మండల వినియోగదారులకు హెచ్పి ఎల్పిజి గ్యాస్ సిలిండర్ సరఫరా చేయకుండా నిర్లక్ష్యం వహించి ఆఫీస్ మూసివేసిన డీలర్ వసంతరావు కు హెచ్పి సిఎల్ అధికారులు రెండు దాఫాలుగా నోటీసులు జారీ చేసారు.గత అక్టోబర్ 31న, నవంబర్ 6న నోటీసులు అందించామని అధికారులు పేర్కొన్నారు.పదిహేను రోజుల్లో డీలర్ స్పందించని యెడల కంపెనీ తగు చర్యలు తీసుకుంటుందని, వినియోగదారులకు తలెత్తిన ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని కొత్తగూడెం సూర్య గ్యాస్ ఏజన్సీ ద్వారా హెచ్ పి గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు హెచ్పి సిఎల్ సేల్స్ మేనేజర్ పవన్ చెప్పారు.



## ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన

# కమిటీ ప్రథమ వార్షికోత్సవాలు

**- జిల్లా ప్రధాన పొన్నెకంటి సంజీవరాజు**

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతిల పిలుపు మేరకు కొత్తగూడెంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభ్యుదయ కళాసేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ మద్దెల శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రథమ వార్షికోత్సవ సంబరాలలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో ప్రతి ఒక్కరికి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024 నవంబర్ 9న జాతీయ వ్యవస్థాపకులైన డాక్టర్ చంటి ముదిరాజ్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపే సదుద్దేశంతో పని చేస్తున్నారని జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ సభ్యులను చేర్చు కుంటూ ప్రజల హక్కుల పరిరక్షణ పారదర్శకత నిమిత్తం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం యొక్క హక్కు తెలుసుకొని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, యువతీ, యువకులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో ఈ చట్టంపై అవగాహన కలిగి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు, సింగరేణి సేవా సమితి సభ్యురాలు కోపెల్ల మునీల రాజ్, అపరబాలు అల్లి శంకర్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ, గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు గిరీశం,వైద్య విద్వాన్ జోసఫ్, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆవాల శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలను
# సద్వినియోగం చేసుకోండి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ
- వికలాంగుల కాలనీలో ఘనంగా 'జాతీయ న్యాయ సేవల దినోత్సవం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

జాతీయ న్యాయ సేవల దినోత్సవం నవంబర్ 9 సందర్భంగా ఆదివారం పాల్వంచ మండలం, వికలాంగుల కాలనీ లో న్యాయ అవగాహనా కార్యక్రమం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలోని బలహీన వర్గాల వారికి, దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న హక్కులు, అవకాశాలపై ప్రసంగించారు.ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల న్యాయ సహాయం పొందలేని వారికి ఉచితంగా, సమర్థవంతంగా న్యాయ సేవలు అందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. న్యాయ సేవల అధికార సంస్థల చట్టం–1987 అమలులోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఉచిత న్యాయ సహాయ పథకాలు, లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం,పారా లీగల్ వాలంటీర్ల సేవలు, దివ్యాంగుల హక్కులు, చట్టాలు (రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజాబిలిటీస్ ఆక్ట్ ) వంటి అంశాలపై కాలనీవాసులకు విపులంగా వివరించారు.ఆదాయ పరిమితిలో ఉన్నవారు, షెడ్యూల్డ్ కులాలు/తెగలకు చెందినవారు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వంటి వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, నిస్సహాయతతో న్యాయానికి దూరం కాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు మాట్లాడుతు చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. పేద తారతమ్యం లేకుండా అందరికీ న్యాయసేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు జె. గోపికృష్ణ, న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ, హరి, దేవేందర్, పారా లీగల్ వాలంటీర్స్ బి. బీక్షమయ్య, ఎం. జానకిరామ్, కె. వీరభద్రం,బి. రాజమణి, ఎ. జి. వో రమాదేవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ కళా ఉత్సవ్ 2025 సత్త చాటిన
# గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి

- స్టేట్ లెవల్ సింగింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానాన్ని కైవశం
- స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్, రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం, సర్టిఫికెట్ అందజేత



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం నవభారత్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి స్టేట్ కళా ఉత్సవ్ సింగింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది. గత నెలలో కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ సింగింగ్ కాంపిటీషన్ లో ప్రథమ స్థానం కైవశం చేసుకొని స్టేట్ కళా ఉత్సవ్ కి ఎంపికైంది.ఇటీవల హైదరాబాద్ వేదికగా రాజేంద్రనగర్ లో జరిగిన కళా ఉత్సవ్ సింగింగ్ కాంపిటీషన్ లో సేవిత శ్రీ వైష్ణవి ద్వితీయ స్థానం గెలుచుకొని అందరి ప్రశంసలు అందుకొని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్, రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం సర్టిఫికెట్ అందుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమములో శ్రీ వైష్ణవి తల్లితండ్రులు గిన్నారపు నాగేందర్(ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్), అంబికా మాట్లాడుతూ వైష్ణవి స్టేట్ లెవల్ లో ద్వితీయ స్థానం సంపాదించుకోవడం చాలా సంతోషంగా ఉందనీ, తమ కుమార్తె సింగింగ్ లో మాత్రమే కాదు చదువు లో కూడా ఎప్పుడూ ఫస్ట్ ర్యాంక్ లో వస్తుందనీ, రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లో అత్యుత్తమ స్థానం సంపాదించుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా నవభారత్ స్కూల్ యాజమాన్యం కూడా శ్రీ వైష్ణవి రెండవ స్థానం లో నిలిచినందుకు ప్రశంసల వర్షం కురిపిస్తూ అభినందించారు. వైష్ణవి ఈ ఘనత సాధించడం చాలా గర్వకారణం విద్యార్థిని విద్యార్థులకు వైష్ణవి స్ఫూర్తిగా నిలిచిందని రాబోవురోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. అదేవిధంగా శ్రీ వైష్ణవి తండ్రి గిన్నారపు నాగేందర్ ఇల్లందు పట్టణ ప్రజలకు సుపరిచితుడు కావడంతో కుమార్తె శ్రీ వైష్ణవి స్టేట్ లెవల్ సింగింగ్ కాంపిటీషన్లో ద్వితీయ స్థానం పొందినందుకుగాను పలువురు అభినందనలు తెలియజేశారు.

## విజయవంతంగా ఎన్ యూజిడి ఎస్
# ద్వైవార్షిక సభలు నిర్వహణ



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లందు బ్రాంచ్ యొక్క ద్వైవార్షిక సమావేశం కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్ తో ఘనంగా జరిగింది. సభను బ్రాంచ్ అధ్యక్షులు ఎం.డి.వాహాబ్ ప్రారంభించి, గత రెండు సంవత్సరాల్లో సంఘం నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు, సభ్యుల సంక్షేమ చర్యలు వంటి అంశాలను సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా సమగ్ర నివేదికను సభ ముందు ప్రవేశపెట్టగా, సభ్యులు ధ్వని మతంతో ఆమోదించారు. సంఘ బలోపేతం, సేవల మెరుగుదల, సభ్యుల సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.సభలో భాగంగా కొత్త కార్యవర్గ ఎన్నికలు నిర్వహించబడగా, సభ్యులు ఏకగ్రీవంగా కొత్త బాధ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి సభ అభినందనలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు శ్రీరాములు, మత్తే వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నగేష్, నరసింహారావు, గౌస్ పాషా,హసీం, శ్రీను,జి. నాగేశ్వరరావు, హుస్సేన్,సంతోష్, వెంకటేశ్వరరావు, కుమార్ భవిష్యత్తులో సంఘ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. సభను విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులకు బ్రాంచ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మావతి ఖని,వికే కోల్ మైన్ ను
# సందర్శించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిఅండ్ వికే కోల్ మైన్ ను ఆదివారం డైరెక్టర్ (ప్లానింగ్ ,ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు సందర్శించారు. ముందుగా పద్మావతి ఖని లో జరుగుతున్న టనల్ పనులను సంబంధిత అధికారులతో సమీక్షించి ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదక పనులను చేయాలని సూచించారు. అనంతరం వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో, హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను ఏరియా ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటిరెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్.మహతో, మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్, వికే కోల్ మైన్స్ , మేనేజర్ రామ చంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్, ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- రక్తం తీసుకున్న వారు మరో ముగ్గురికి రక్తదానం చేయమని చెప్పండి
- ఎస్పి రోహిత్ రాజు.



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

పట్టణపరిధిలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని సింగరేణి పాఠశాలలో యంగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అతిథులుగా డిఎస్పి రెహమాన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఓ ముగ్గురికి రక్తదానం చేయమని సలహా ఇవ్వాలని కోరారు.బ్లడ్ డోనర్స్ క్లబ్ జాతీయ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జేబీ బాలు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు రక్తం దొరకగా పడ్డ ఇబ్బందులను మరొకరు పడవద్దని.. ఈ క్లబ్ ను స్థాపించానని తెలిపారు. అనంతరం జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో రక్తదాతను ఏర్పాటు చేశానని అన్నారు. ఐపీఎస్ అధికారి సజ్జనార్ సలహా సూచనలు అదేవిధంగా జిల్లా ఎస్పీ సహాయ సహకారాలు కూడా ఉన్నాయని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే, తన అభిమాన నటుడు చిరంజీవి నటించిన స్టాలిన్ మూవీ లో ఇచ్చిన మెసేజ్ ను రక్త దాన యజ్ఞం లో పాటిస్తు న్నానని, తప్పకుండా పేషెంట్ వారి సైడ్ కొత్తగా మరో ముగ్గురు రక్త దాతలను తయారు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రహమాన్, సీఐ కరుణాకర్, దస్తగిరి, సతీష్, నరసింహ కుమార్, సాయి కృష్ణ, రహీముద్దీన్, వీరు, రాజేష్, కమలాకర్, జుబ్బు, జయరాం, మొక్కల రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.